## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:360 | మంగళవారం సెప్టెంబర్ 08, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# స్పీకర్‌పై జుగుప్సాకరమైన భాష..

## తాతా మధును డిస్మిస్ చేయాలి: రేవంత్‌రెడ్డి



తెలంగాణకు నేడు చీకటి రోజన్న సీఎం రేవంత్‌రెడ్డి

- స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు అవమానం జరిగిందని వ్యాఖ్య
- తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ ఆరోపణ
- ఇది అనాలోచిత చర్య కాదు.. పథకం ప్రకారమే జరిగిందన్న రేవంత్
- స్పీకర్‌కు అవమానం అంటే సభ్య సమాజానికి అవమానమని వ్యాఖ్య
- స్పీకర్‌పై జుగుప్సాకరమైన భాష వాడటమేంటని ప్రశ్న

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



హైదరాబాద్: శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు అవమానం జరిగిన నేడు.. తెలంగాణకు చీకటి రోజని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో శాసనసభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

“ఈరోజు నాలుగు కోట్ల ప్రజలకు అవమానం జరిగింది. బీఆర్ఎస్ సభ్యులను నిన్న కేసీఆర్ పిలిపించుకుని నేడు స్పీకర్ పైకి ఉసిగొల్పారు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదు.. పథకం ప్రకారం జరిగిందే. సభాపతికి జరిగిన అవమానం.. సభ్య సమాజానికి జరిగిన అవమానం. స్పీకర్‌పై జుగుప్సాకరమైన భాష ఉపయోగించడమేంటి? దళితులను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్. దళితుడిని సీఎం చేస్తానని, వారికి మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారు. బీఆర్ఎస్‌ది దళిత వ్యతిరేక ఆలోచన.

కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

సభాపతికి జరిగిన అవమానం.. మా అందరికీ జరిగినట్లు భావిస్తున్నాం. దీన్ని అందరూ ముక్తకంఠంతో ఖండించాలి. స్పీకర్‌కు జరిగిన అవమానం సభకు జరిగినట్లుగానే భావించాలి. బీఆర్ఎస్ నేతల అపవాదును భాజపా నేతలు ఎందుకు మోస్తున్నారు? ఈ అంశంపై చర్చకు భాజపా సభ్యులు సహకరించాలి. దీనిపై చర్చ తర్వాతే ఏ అంశంపైనైనా చర్చిద్దాం. స్వతంత్ర భారతంలో ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి భాష వాడిన తాతా మధును డిస్మిస్ చేయాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. అసభ్యకర భాష వాడిన తాతా మధుతో రాజీనామా చేయించాలి. ఇలాంటి వాటికి క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదు” అని రేవంత్ అన్నారు.

## అట్టడుగు వర్గాల బిడ్డలమనేనా.. ఇంత అవమానం?: మంత్రి సీతక్క



- బీఆర్ఎస్ సభ్యుల తీరుపై సీతక్క ఆగ్రహం
- స్పీకర్‌పై తాతా మధు హేయమైన భాష వాడారని విమర్శ
- అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలని డిమాండ్

మిగతాది 2లో

## తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ కంటతడి



మిగతాది 2లో

- సభలో కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్‌కుమార్
- తాతా మధు వ్యాఖ్యలను ఖండించిన మంత్రి సీతక్క
- స్పీకర్ తల్లిని అవమానించడం బాధాకరమన్న సీతక్క
- భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్న స్పీకర్
- తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేసిన తాతా మధు
- తాతా మధు వ్యాఖ్యలపై తీర్మానం చేసి మండలికి పంపిస్తామన్న స్పీకర్



మిగతాది 2లో

## అసెంబ్లీ ఎదుట ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులు..

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపు

## ‘హిట్..రన్..హైడ్’..

### ఇదే గొడ్డలి పార్టీ వైఖరి: చంద్రబాబు

అభివృద్ధిపై విమర్శలకు ఆధారాలతో సమాధానం చెప్పాలన్న చంద్రబాబు

- గొడ్డలి పార్టీది ‘హిట్.. రన్.. హైడ్’ విధానమని విమర్శ
- వెలిగొండపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- పోలవరం జలాలపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపాటు



మిగతాది 2లో

## మెగా డీఎస్సీ.. పారదర్శకంగా

మెగా డీఎస్సీ.. పారదర్శకంగా స్పోర్ట్స్ కోటా పోస్టుల ఎంపిక:



2లో

అమరావతి: ఏపీలో నిర్వహించిన మెగా డీఎస్సీ పై కొందరు ఇంకా దుష్ప్రచారం చేస్తున్నారని శాప్ ఎండీ భరణి పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో పోస్టుల ఎంపిక పారదర్శకంగా జరిగినట్లు ఆమె వెల్లడించారు.

## మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం: కేటీఆర్

- మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల తీరును కేటీఆర్ ఖండించారు
- సబితా ఇంద్రారెడ్డిపై దాడికి సీఎం రేవంత్‌దే బాధ్యతన్న కేటీఆర్
- మహిళలకు క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టమని స్పష్టం



మిగతాది 2లో

- రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తామని వెల్లడి
- స్పీకర్‌పై అవిశ్వాసంపై ఆలోచిస్తామని కేటీఆర్ వ్యాఖ్య
- అసెంబ్లీని నెలరోజులు నిర్వహించాలని డిమాండ్

## ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ తప్పులే ప్రస్తుత సమస్యలకు కారణం:




మిగతాది 2లో




# సంపాదకీయం

## కార్పొరేట్లపై అమెరికన్ రైతుకవి యుద్ధం




ఇప్పటికీ అమెరికాలోని ఏ నగరానికి వెళ్ళినా అది కొత్తకొత్తగా వుండి నన్ను భయపెడుతుంది. 2013లో బాల్టిమోర్ నగరంలో అమెరికన్ అకాడెమీ ఆఫ్ రెలిజియన్స్ సదస్సుకి వెళ్ళినప్పుడు మళ్ళీ అదే జరిగింది. కానీ, అలాంటి భయాన్ని పునాది వేళ్ళతో పెకలించిన ఒక వ్యక్తిని చూశాను. అప్పటికీ ఎనభైలు దాటుతున్న నీడలతో ఆయన ముఖంమీద వృద్ధాప్యం ఎక్కువగానే ఆవరిస్తూ వస్తోంది. ఆయన వాక్యాలు మాత్రం నా మనసులో లేలేతగా ప్రవహిస్తున్నాయి. ఆయనే గత వారం 92 ఏళ్ల వయసులో కన్ను మూసిన అమెరికన్ మహాకవి వెండెల్ బెర్రీ (ఔవఅంవశ్రీశ్రీ దీవతీతీఎ). "ఝఎ ఝతీఎవతీ" అని ముద్రపడిన రైతు కవి. కార్పొరేట్ యుగంలో ధిక్కార వచనం ఎలా వుంటుందో ఆయన జీవితమే ఒక మానిఫెస్టో.

-- ఇది 2013 నాటి నా మనసుకి దగ్గిరగా వచ్చిందేమో పెదవి మీద అలా తిరుగుతూ వుంది. ఆ ఏడాది పీర్ల పండగ మీద నా మొదటి ఇంగ్లీషు పుస్తకం 'ఫెస్టివల్ ఆఫ్ పీర్స్' ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ నుంచి ప్రచురణ అయిన సందర్భంగా ఆ సదస్సులో ఒక సెషన్ జరగబోతోంది. అదే సదస్సులో కీలకోపన్యాసం ఇవ్వడానికి ఆయన వచ్చారు. ఉపన్యాసం అయ్యాక నేను అడిగిన ఒక ప్రశ్నతో మా ప్రత్యక్ష స్నేహం మొదలైంది. అనేక వందల మంది ఉన్న ఆ సభలో నేను ఆయన్ని అడిగిన ప్రశ్న– "కార్పొరేట్ రాజకీయాలు, మత రాజకీయాలూ మన ఉనికిని నిర్ణయిస్తున్న ఈ కాలంలో పంట పొలాల గురించో, పల్లె సీమ గురించి ఏ కాస్త మాట్లాడినా, రాసినా దాని మీద అశీఝశ్రీస్త్రఋఖ అనే ముద్ర పడిపోతుంది. మీకు ఆ భయమేమీ లేదా?!"

కనీసం ఆరు దశాబ్దాలుగా సన్నరైతుల వెన్ను విరిచేస్తున్న బడా కంపెనీల మీద యుద్ధం చేస్తున్న కవి వెండెల్బెర్రీ. అమెరికాలోని కేంటాకీ అనే చోట చిన్న రైతు కుటుంబంలో పుట్టిన ఈ కవి స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో సృజనాత్మక రచనలో డిగ్రీ తీసుకున్నారు. కొంతకాలం న్యూయార్క్ యూనివర్సిటీలో సాహిత్య పాఠాలు చెప్పి, నగర జీవితం సరిపడక మళ్ళీ తన చిన్న ఊరికి వెళ్లిపోయారు. అక్కడ రెండు గదుల ఇంట్లో వుంటూ వ్యవసాయం చేసుకుంటూ వుండిపోయారు. అమెరికాలో నగరజీవితం అలవాటుపడిన ప్రాణాలకి ఇది అంత తేలికైన వ్యవహారమేమీ కాదు. కానీ, వెండెల్బెర్రీది వెన్నెముక నిటారుగా వున్న వ్యక్తిత్వం. "ఏదో ఒక బార్‌లో ఒక మూల కూర్చొని మా ఊరూ, మా పొలాలూ అని ఏడుపు కథలు చెప్పుకోవడమో, ఒంటరి ప్రేలాపనలు చేయడమో నాకు నచ్చలేదు." అందుకే ఆయన ప్రొఫెసర్ ఉద్యోగానికి చెల్లుచీటి ఇచ్చేసి, ఇల్లు చేరారు. అదీ– కరంటు దీపాలు లేని రెండు గదుల ఇల్లు. టీవీని వెలివేసిన ఇల్లు. ఆ ఊరి మీదుగా వచ్చే కరంటు ఒక బొగ్గు గని కంపెనీ దయవల్ల వస్తోంది. ఆ కంపనీ కొన్ని వేల ఎకరాల వ్యవసాయ భూమిని మింగేసింది. తనకున్న చిన్నపాటి నేలని ఆ కంపనీకి ఇవ్వడానికి నిరాకరించడమే గాక, ఆ కంపనీ మీద ఆయన యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధం కూడా తన దగ్గిరే మొదలు పెట్టారు, కరంటుని రానివ్వకుండా– పగటి వెలుగు వున్నంతసేపే ఆయన పనిచేసేవారు. అంటే, పొద్దున లేవగానే నాలుగైదు గంటలు చదువుకోవడమో, రాసుకోవడమో చేసేవారు. మధ్యాన్నం భోజనం చేసి, సాయంత్రం పొద్దు వాలేదాకా పొలంలో కాయకష్టం చేసేవారు. మొక్కజొన్నలు, తృణ ధాన్యాలు ఆయనకి ఇష్టమైన పంటలు. అవే ఆయన జీవనాధారం కూడా.

యంత్రభూతం మీద ఆయనకి ఎంత ఆగ్రహం అంటే చివరిదాకా ఆయన కంప్యూటర్ జోలికి వెళ్లలేదు. కాగితం మీద పెన్సిల్ తోనే 50 పుస్తకాలపైన రాశారు. వాటిని 1956 నాటి ఒక టైప్‌రైటర్ మీద టైప్‌కి మాత్రం అనుమతించారు. 50ఏళ్లు వచ్చేదాకా ఆయన మొబైల్ ఫోన్ ముట్టుకోలేదు. అది కూడా దూర ప్రయాణాల వరకే వాడకం. ఇంటి పరిధిలో వాటిని దూరంగా వుంచేసే వారు. ఆయనతో మాట్లాడాలన్నా, ఇంకేమైనా కావాలన్నా ఎవరైనా సరే వాళ్ళ వూరు వెళ్ళాల్సిందే. "కార్పొరేట్ మీద యుద్ధం వ్యక్తిగత స్థాయిలో మొదలయినప్పుడే దాని తీవ్రత తెలుస్తుంది. యంత్రాలన్నీ వాడుకుంటూ కార్పొరేట్‌ని తిరస్కరించడం అంటే ఆత్మవంచన" అని ఆ రోజు బాల్టిమోర్‌లో మా కబుర్లలో ఆయన మరోసారి చెప్పారు. ఒక చిన్న కాఫీ షాప్ లో కూర్చొని మాట్లాడుకుంటున్నప్పుడు నా చేతుల్లో అప్పటికీ మొబైల్ నెమ్మదిగా మోగుతూనే వుంది. మరునాడు నా పుస్తకం మీద సెషన్ వుంది కాబట్టి, స్నేహితులు పదేపదే ఫోన్ చేస్తూనో, మెసేజ్ పెడుతూనో వున్నారు. ఈలోపు ఆయన "రేపు మీ సెషన్ ఎప్పుడు?" అని అడిగారు. నా ఫోన్ తీసి, సదస్సు వెబ్‌సైట్‌లో వెతుక్కుంటూ వుండగానే, ఆయన తన దగ్గిర వున్న ప్రోగ్రామ్ ప్రింట్ బుక్ తీసి, ఆయనే వెతుక్కొని "ఇదిగో ఇక్కడ!" అని చూపించారు. చాలా సిగ్గుపడిపోయాను. ఆయన అది గమనించి "ఏమీ పర్లేదు. ఈ యంత్రాలకు మనం వెట్టి బానిస అయిపోయాం. మనం కేవలం వస్తువులం ఇప్పుడు," అన్నారు. అసలు ముందు అమెరికాలో రెండు గదుల ఇంట్లో వుండడం ఎలాగో కూడా నేర్చుకోవాలి కదా! "ఎన్ని దేశాలు తిరిగి వచ్చినా, నన్ను నన్నుగా నిలబెట్టేది నా నేల.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం: పగడాల సతీష్ రెడ్డి.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 7.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అనంతరం బయ్యారం క్రాస్ రోడ్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అసెంబ్లీ వద్ద పోలీసులు వ్యవహరించిన తీరును రాష్ట్రం మొత్తం చూసిందన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

"సబితా ఇంద్రారెడ్డి జుట్టు పట్టుకుని గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. ఆమెపై దాడికి బాధ్యుడు సీఎం రేవంత్‌రెడ్డే . కోవా లక్ష్మి లేకుంటే సునీతా లక్ష్మారెడ్డి ఇనుప కంచెలపై పడేవారు. శాసనసభ దుశ్శాసన పర్వంలా మారింది. డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్, డైవర్షన్ మాత్రమే రేవంత్‌కు తెలుసు. మహిళలపై దాడిని కప్పిపుచ్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేశారు. మమ్మల్ని ఆపాలని స్పీకర్ చెప్పారంటూ పోలీసులు చెబుతున్నారు"

### స్పీకర్‌పై అవిశ్వాసం.. ఆలోచిస్తాం

"మేం నిలదీస్తామని తెలిసే.. మమ్మల్ని అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నారు. మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టం. హోంమంత్రిగానూ ఉన్న రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే. ఈ అంశాన్ని ఇక్కడితో వదిలిపెట్టం.. జాతీయ మహిళా కమిషన్ దగ్గరకూ వెళ్తాం. ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి.. అసెంబ్లీని నెలరోజులు నిర్వహించాలి. సీఎంను విమర్శిస్తే మైక్ ఇవ్వను అనడమేంటి? స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టే అంశంపై ఆలోచిస్తాం" అని కేటీఆర్ అన్నారు.

## అసెంబ్లీ ఎదుట ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులు..

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో వైఫల్యాలను నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం, తోపులాటలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి సహా పలువురు నేతలకు గాయాలు కావడం, బీఆర్ఎస్ సభ్యులను అరెస్ట్ చేయడం, మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పార్టీ పిలుపునిచ్చింది. రాజకీయ వార్తలు చదవండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ ఆందోళనలు చేపట్టాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించింది.

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై నిరసనగా బీఆర్ఎస్ నేతలు నల్ల దుస్తులతో అసెంబ్లీకి వచ్చారు. అయితే వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. తోపులాటలో జగదీశ్‌రెడ్డి కిందపడగా ఆయన కాలికి గాయమైంది. దీంతో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఇక కేటీఆర్‌కు చేతికి, నుదిటికి గాయాలయ్యాయి. తోపులాటలో హరీశ్‌రావు కిందపడిన సమయంలో ఆయన చేతిని తొక్కుతూ పోలీసులు అమానుషంగా వ్యహరించారు. అనంతరం నల్ల టీషర్ట్‌తో లోపలికి అనుమతించకపోవడంతో ఆయన టీషర్ట్ విప్పి బనియన్‌తో నిరసన తెలిపారు. దీంతో ఆయన్ను అరెస్ట్ చేశారు. అలాగే నల్ల టీషర్టులతో వచ్చిన వేముల ప్రశాంత్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్టు చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు.

మరోవైపు మహిళా ఎమ్మెల్యేలపైనా పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారు. అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో పోలీసులు ఆమె చీరను లాగారు. దీంతో ఆమె కన్నీళ్లు పెట్టుకుంటూ.. కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. ఇక మహిళా ఎమ్మెల్యేలను సైతం అరెస్టు చేసే సమయంలో దురుసుగా ప్రవర్తించారు. సబితా ఇంద్రారెడ్డిని జుట్టు పట్టుకుని మరీ లాక్కెళ్లి వాహనం ఎక్కించారు.

## ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ తప్పులే ప్రస్తుత సమస్యలకు కారణం:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ ఇంకా మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు.

"నేనే ఇంజనీర్ అంటూ కేసీఆర్ కాళేశ్వరం కట్టించి.. చివరకు కూల్చేశారు. కాళేశ్వరం నిర్మాణానికి లక్ష కోట్లు ఖర్చు చేసినా.. సరిగా నిర్మించకపోవడం వల్లే ప్రస్తుత సమస్యలు వచ్చాయి. నీళ్ల సమస్యకు రెండు కారణాలు ఉన్నాయి.. ఒకటి ఎల్‌నినో, మరొకటి కేసీఆర్. నీటి పంపకాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు అన్యాయం చేశారు. ఇరిగేషన్ శాఖను నాశనం చేశారు. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ చేసిన తప్పుల వల్లే ప్రస్తుత సమస్యలు ఎదురవుతున్నాయి. ఆయన మాట్లాడిన భాష వల్లే తెలంగాణ భాషకు చెడ్డ పేరు వచ్చింది" అని ఉత్తమ్ ఆరోపించారు.

## నా మాటలపై విచారం వ్యక్తం చేస్తున్నా: ఎమ్మెల్సీ తాతా మధు




హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే తనకు గౌరవముందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. అనని మాటలను తనకు ఆపాదించడం సరికాదని చెప్పారు. "స్పీకర్‌ను నేనేమీ అనలేదు. ఆయన్ను అన్నట్లు భావిస్తే నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా. నా మాటలపై విచారం వ్యక్తం చేస్తున్నా. నాపై దాడి చేసి గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. నాపై దాడి చేసిన వారిని మాత్రమే ఆవేశంతో అన్నాను" అని తాతా మధు వివరణ ఇచ్చారు.

స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. శాసనసభలో సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కూడా తాతా మధు వ్యాఖ్యలను ఖండించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పలువురు నేతలు కోరారు. ఈ నేపథ్యంలో తాతా మధు స్పందించారు.

## తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ కంటతడి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ గడ్డం స్పీకర్ ప్రసాద్‌కుమార్ కంటతడి పెట్టుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండిస్తూ శాసన సభలో మంత్రి సీతక్క మాట్లాడారు. స్పీకర్ తల్లిని అవమానించడం బాధాకరమన్నారు. ఈ సమయంలో స్పీకర్ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు.

సీతక్క కన్నీరు పెడితే నాకు దుఃఖం ఆగలేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు బాధాకరమని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. శాసన సభ వాయిదా పడిన అనంతరం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. "సీతక్క ఐదేళ్లుగా నాకు రాఖీ కడుతున్నారు. సభలో ఆమె కన్నీరు పెట్టుకుంటే నాకు దుఃఖం ఆగలేదు. తాతా మధు వ్యాఖ్యలపై శాసనసభ తీర్మానం చేసి మండలికి పంపిస్తాం"అని స్పీకర్ తెలిపారు.

## అట్టడుగు వర్గాల బిడ్డలమనేనా.. ఇంత అవమానం?: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ సభ్యుల తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని తెలంగాణ మంత్రి సీతక్క విమర్శించారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై ఆ పార్టీ సభ్యుడు తాతా మధు అత్యంత హేయమైన భాష వాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలన్నారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు.

"తాతా మధు వ్యాఖ్యలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలి. ఆయన డైరెక్షన్‌లోనే బీఆర్ఎస్ సభ్యులు ఇలా మాట్లాడారు. దళితులంటేనే ఆ పార్టీకి నచ్చదు. స్పీకర్‌గా దళితుడు ఉండటం కేసీఆర్‌కు నచ్చదు. దళితుడైన స్పీకర్‌ను అధ్యక్షా అనాల్సి వస్తుందనే ఆయన అసెంబ్లీకి రావడం లేదు. గతంలో సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క ఉంటే ఓర్వలేక ఆయన్ను తొలగించారు. గతంలో జగదీశ్‌రెడ్డి కూడా ఇదే తరహాలో మాట్లాడారు. స్పీకర్ తల్లిని అవమానించడం బాధాకరం. ఆయన ఉన్నత స్థాయికి వెళ్లినందుకు తల్లిని అవమానించాలా?అట్టడుగు వర్గాల బిడ్డలమనేనా.. మనకింత అవమానం? "అంటూ సీతక్క ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.

## 'హిట్..రన్..హైడ్'..

### ఇదే గొడ్డలి పార్టీ వైఖరి: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలో జరుగుతోన్న అభివృద్ధిని వక్రీకరిస్తూ విమర్శలు చేస్తోన్న గొడ్డలి పార్టీకి.. ఆధారాలతో దిమ్మతిరిగే సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అమరావతిలో జరుగుతోన్న తెదేపా లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో చంద్రబాబు మాట్లాడారు. "హిట్..రన్..హైడ్" విధానమే గొడ్డలి పార్టీ వైఖరి అని ధ్వజమెత్తారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకముందే జాతికి అంకితం చేసి, నాడు డ్రామాలు ఆడారని.. ఇప్పుడు తాను ప్రాజెక్టును ప్రారంభిస్తే తమ హయాంలోనే పూర్తయిందంటూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పోలవరం ఎడమ కాల్వ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు అందిస్తుంటే.. అవి గోదావరి నీళ్లు కాదంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని కూడా గతంలో అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఏపీపీఎస్సీలో అడ్డగోలు అక్రమాలు, అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించిన చంద్రబాబు.. వాస్తవాలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని జగన్ పార్టీకి సవాల్ విసిరారు

## మెగా డీఎస్సీ.. పారదర్శకంగా

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర సచివాలయంలో పాఠశాల విద్య కమిషనర్ తమీమ్ అన్సారియాతో కలిసి భరణి మీడియా సమావేశం నిర్వహించారు.

"జూడో గురించి నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. పోస్టులు రానివారి వద్దకు వెళ్లి కావాలనే ఆరోపణలు చేయిస్తున్నారు. క్రీడా సంఘాల గురించి గతంలోనే స్పష్టంగా చెప్పాం. జూడో కోటా ఎంపిక చేసినవారిపై పిటిషన్ వేశారు. డీవోపీటీ చెప్పినదాన్నే మేం అమలుచేశాం. ఎలాంటి మార్పులు చేయలేదు. జూడో సంఘం ఇచ్చిన ప్రతి ధ్రువపత్రాన్ని పరిశీలించాం. హైకోర్టు ఆదేశాలు పాటించామని గతంలోనే స్పష్టం చేశాం. ఒకే టోర్నీలో ఆడిన భార్యాభర్తలనూ పరిగణనలోకి తీసుకున్నాం. చదువుకున్నప్పుడే పోటీల్లో పాల్గొనాలనే నిబంధనలు ఏమీ లేవు. కర్ణాటకలో చదువుకుంటున్నా ఏపీ నిర్వహించే పోటీల్లో పాల్గొనవచ్చు. జిల్లాల పరిధిలో ఆడాలంటే ఆయా క్రీడా సంఘాలు ధ్రువీకరించాలి. బాక్సింగ్‌లో ఏపీకి పేరు తెచ్చిన అప్పలరాజుపై దుష్ప్రచారం చేస్తున్నారు. కొనద పద్మజ వయసుపైనా తప్పుడు ప్రచారం జరుగుతోంది." అని శాప్ ఎండీ భరణి అన్నారు.

ఒకసారి టెట్ రాస్తే చాలు.. జీవితాంతం అమల్లో ఉంటుందని తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులకు అర్హత మార్కులు వేర్వేరుగా ఉంటాయన్నారు. టెట్‌కు 20 శాతం వెయిటేజ్ ఉంటుందన్నారు. 1 నుంచి 8వ తరగతి బోధించే అందరికీ టెట్ తప్పనిసరి అని పేర్కొన్నారు. పీజీటీ ప్రిన్సిపల్‌కు టెట్ నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అభ్యర్థులపై వచ్చిన ప్రతి ఆరోపణనూ పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్లు అందరికీ టెట్ తప్పనిసరి అని పేర్కొన్నారు.

## ఇది శాసన సభా.. లేక కౌరవ సభా?: హరీశ్‌రావు



హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తమ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలోకి రాకూడదనే ఇలాంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు."కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లారు. వారు పార్లమెంట్‌కు టీషర్టులతో వెళ్లినప్పుడు.. మేం అసెంబ్లీకి అలా వెళ్లకూడదా..? నల్ల టీషర్టులపై ఏముంది.. ప్రభుత్వం హామీలు అమలు చేయాలని మాత్రమే ఉంది. నిరసనలు తెలిపే హక్కు మాకు ఉంది. సునీతా లక్ష్మారెడ్డి చీర లాగితే ఊరుకోవాలా..? మా ఎమ్మెల్యేల గొంతు నొక్కితే చూస్తూ ఉండాలా..?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు."తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో ఈ రోజు బ్లాక్ డే. ఇది శాసన సభా.. లేక కౌరవ సభా?. సునీతమ్మ చీర లాగిన, సబితమ్మ గొంతు నొక్కిన ఖాకీలను వదలం. జగదీశ్‌రెడ్డిని కింద పడేసిన వారు సప్త సముద్రాల అవతల ఉన్నా వదలం.

కేటీఆర్ చేయి, ముఖం మీద గీరుకుపోయింది. ఆస్పత్రికి కూడా తీసుకెళ్లకుండా మమ్మల్ని అడ్డుకుంటారా..? వీటన్నింటికీ రేవంత్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని హరీశ్‌రావు హెచ్చరించారు

# వెయ్యి రోజులు అభివృద్ధి సంబరాలులో పాల్గొన్న వైస్ చైర్మన్ జూపల్లి

**జనసముద్రంన్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఆశుపాక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆసుపక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకుల సమక్షంలో వెయ్యి రోజుల పాలన పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చిన ఈ. కార్యక్రమానికి మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్,జూపల్లి రమేష్ బాబు హాజరై ప్రసంగించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు చౌకబారు విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అయితే కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసిన తర్వాత కూడా విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విమర్శలకు మాటలతో కాదు.. అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతున్నామని స్పష్టం చేశారు.
ఏ పార్టీ అధికారంలో ఉన్నా తాము చేసిన అభివృద్ధిని, తీసుకొచ్చిన నిధులను ప్రజలకు చెప్పుకునే హక్కు ఉంటుందని, కానీ నిధులు తీసుకురాకుండా కేవలం విమర్శలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. తాము తీసుకొచ్చిన నిధులు, జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే ఉన్నాయని పేర్కొన్నారు.



అశ్వారావుపేట నియోజకవర్గంలో గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు చేయని స్థాయిలో ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రమేష్ బాబు అన్నారు. ఓసీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఏమాత్రం తీసిపోని విధంగా జారే ఆదినారాయణ అభివృద్ధి చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు.
అశ్వారావుపేట మండలంలో రోడ్ల విస్తరణకు దాదాపు రూ.40 కోట్ల నిధులు మంజూరు చేయించి, రోడ్ల విస్తరణ పనులను కళ్లకు కట్టినట్లు చేపట్టారని తెలిపారు. గతంలో సమస్యలుగా ఉన్న రహదారుల పరిస్థితిని మార్చే దిశగా పనులు జరుగుతున్నాయని అన్నారు.
అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాదాపు రూ.36 కోట్లతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించే వారు ఒక్కసారి ఆసుపత్రికి వెళ్లి పనులను పరిశీలించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు దాదాపు పది మంది వైద్యులను అందుబాటులోకి తీసుకురావడంలో ఎమ్మెల్యే జారే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.
పట్టణంలో చేపడుతున్న మధ్య దీపాల ఏర్పాటు పనులు కూడా ప్రజల కళ్లముందే కనిపిస్తున్నాయని చెప్పారు. మున్సిపాలిటీగా ఏర్పడకముందు పేరాయిగూడెం పంచాయతీ పరిధిలోనే దాదాపు రూ.4 కోట్లతో మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మించినట్లు వివరించారు.
ఇక గురుకుల పాఠశాల, సమీకృత పాఠశాల నిర్మాణానికి దాదాపు రూ.200 కోట్ల నిధులను మంత్రుల సహకారం, ముఖ్యమంత్రి దీవెనతో తీసుకువచ్చి పనులు వేగంగా కొనసాగిస్తున్నామని రమేష్ బాబు తెలిపారు. విద్య, వైద్యం, రహదారులు, మౌలిక వసతుల రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని అన్నారు.
వెయ్యి రోజుల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసిన తర్వాత కూడా చౌకబారు విమర్శలు చేయడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని రమేష్ బాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. మాటలతో రాజకీయాలు చేసే వారికి పనులతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.ఈ.
కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, సర్పంచ్ సోడేశీ ఆదిలక్ష్మి, కౌన్సిలర్లు మిండ హరిబాబు, దివాకర్, నారాయణపురం ఉపసర్పంచ్ ఆకుల శ్రీను, బండి చెన్నారెడ్డి, అల్లాడి రామారావు, నాగ కిషోర్, మనోహర్, చిన్నంశెట్టి నాగేంద్రరావు, పసుపులేటి నరేష్, వీర్నాల నాగు, ఎస్కే కరీం. పరిటాల సందీప్,మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త తండా కాంగ్రెస్ నాయకులు కొర్ర వాల్‌సింగ్-పద్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనవిజయం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా(సెప్టెంబర్7)**
తుర్కయంజాల్‌లోని కెపిఆర్ఎస్ అచల రేటియాయ్‌లో నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర వాల్‌సింగ్ - పద్మ దంపతుల కుమార్తె నిశ్చితార్థ మహోత్సవం అత్యంత వైభవంగా మరియు కన్నులపండువగా జరిగింది.
ఈ శుభకార్యానికి ఆర్టీఐఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన వధూవరులను అక్షతలు వేసి ఘనంగా ఆశీర్వదించారు. వారి వెంట కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ వేడుకలో కొత్త తండా గ్రామ సర్పంచ్ పాత్లావత్ నందు నాయక్, వార్డు మెంబర్లు దేష్య నాయక్, కొర్ర దస్రు నాయక్, మరియు ఇతర ముఖ్య నాయకులు పద్యా తిరుపతి, అంజయ్య, లక్ష్మణ్, ఠాకూర్, శంకర్, మోతీలాల్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేశారు. అతిథుల రాకతో వేదిక ప్రాంగణంలో సందడి నెలకొంది.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ భగ్గుమన్నది.ప్రజావాణిలో వినతిపత్రం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు ఆమనగల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఆమనగల్లు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ ఏనుమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎంపీడీఓకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.
అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యుడు, కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల



సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.
ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీలు, రైతులకు రైతుబంధు--రైతుభరోసా, నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.
ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించిన జైపాల్ యాదవ్, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి



అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో రాంనుంతల సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, కౌన్సిలర్లు నాగిళ్ళ జగన్, దుద్దు ఆంజనేయులు, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, ఎంగలి రఘు, సైదులు గౌడ్, చుక్క నిరంజన్, కమటం వెంకటయ్య, వస్పుల సాయిలు, లండం యాదయ్య, రమేష్ నాయక్, దేరంగుల వెంకటేష్, కొమ్ము ప్రసాద్, రాముల మహేష్, మహేష్ నేత, పుల్లారెడ్డి శ్రీశైలం, మాదేపల్లి పరమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# చింతగూడ రోటి గూడ రైతుల కష్టాలు తీరేది ఎన్నడు

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్**
సెప్టెంబర్ 7 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ రోటి గూడ గ్రామాలకు వచ్చే 18వ తూము నుండి చింతగూడ మీదగా వెళ్లే కాలువలో గత రెండు సంవత్సరాలుగా తూటుతీగ పిచ్చి మొక్కలతో కాలువ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉండడంతో చింతగూడ రోటి గూడ రైతులకు పొలాలకు నీరందకుండా కాలువకు గండ్లు పడుతూ నీరు వృథాగా వెళ్ళిపోతున్నప్పటికీ నీటిపారుదల శాఖ అధికారులు చూస్తూ పట్టం గడుపుతున్నారని రైతులు ఆగ్రహం చేస్తున్నారు గత రెండు సంవత్సరాలుగా వారి కండ్లకు పిచ్చి మొక్కలు కాలువలో కనబడటం లేదా అని అధికారులను అడుగుతున్నారు మరి నీటిపారుదల శాఖ అధికారులు అసలు ఉద్యోగం చేస్తున్నారా లేక ఇండ్లలోనే కూర్చుంటున్నారా అనే కోణంలో గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంత జరిగిన ఇన్ని లక్షల రూపాయలు జీతాలు తీసుకొని వీరు రైతులకు నీరు అందకుండా కాలువల పూడికను తీయకుండా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారు తెలిసి రావడం లేదని ఇప్పటికైనా ఉన్నత అధికారులు వీరిపై దృష్టి సారించి ఇక్కడ ఉన్న అధికారులను తొలగించి సక్రమంగా డ్యూటీ చేసే అధికారులను నియమించాలని ఈ రెండు గ్రామాల ప్రజలు మంచిర్యాల జిల్లా కలెక్టర్ మరియు



నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను కోరుచున్నారు

**సొంత రైతుల ఖర్చులతోనే కాలువలోని పూడిక తీసుకున్న రైతులు**
వరి నాట్లు వేసుకొని నీరు అందక పొలాలన్నీ ఎండు ముఖం పట్టడంతో రైతుల ముఖంలో కన్నీళ్లు తప్ప ఏమి కనబడడం లేదని అధికారులు ముందే గమనించి కాలువలోని పిచ్చి మొక్కలను తొలగించి ఉంటే రైతులకు ఇంత ఇబ్బంది కలిగేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈరోజు ఒక జెసిబి తీసుకొచ్చి సుమారుగా 50 నుండి 60 వేల రూపాయలు పెట్టి రైతులే కష్టపడి పిచ్చి మొక్కలను తొలగిస్తూ ఉంటే ఈ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని అధికారులను కోరుతున్నారు

# అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన

**●కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్**
అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి. నారాయణరెడ్డి. తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు శాసనసభ గౌరవానికి అవమాన కరమని ఆయన పేర్కొన్నారు.రాజకీయ విభేదాలు ఉండవచ్చు, విధానాలపై విమర్శలు చేయవచ్చు, కానీ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదని అన్నారు.ప్రత్యేకించి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ ఆయనను అవమానించేలా మాట్లాడటం అత్యంత ఆందోళనకరమన్నారు.దళితులు ఉన్నత విద్యను అభ్యసించి,ఉన్నత స్థాయికి ఎదిగి,అత్యున్నత



పదవులు అలంకరించినప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకర వ్యవహారశైలి ఇంకా కొనసాగడం దురదృష్టకరమన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ దళితుల పట్ల ఇలాంటి మానసిక వివక్ష కొనసాగడం బాధాకరమని కసిరెడ్డి నారాయణరెడ్డి . అన్నారు.రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవం కల్పించినప్పటికీ, దళితులు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వారిని చిన్నచూపు చూసే మనస్తత్వం కొనసాగడం సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అంశమన్నారు.ఒక దళితుడు అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పుడు కూడా ఇలాంటి అవమానకర వ్యాఖ్యలకు గురికావడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని,దళిత సమాజం పట్ల ఉన్న వివక్షపూరిత మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రజాప్రతినిధులు తమ హోదా బాధ్యతలను గుర్తించి మాట్లాడాలని, పరస్పర గౌరవాన్ని పాటించాలని సూచించారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు.సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పీకర్ .ఎమ్మెల్యే కోరారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

**దేవుని పడకల్ ఆలయ అభివృద్ధికి రూ. 2,30,000/-(రెండు లక్షల ముప్పై వేలతో) సహకారం.**

దేవుని పడకల్ , మరియు పడకల్ గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా టాక్స్ సి. ఓ .ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని పడకల్ గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కోసం రూ.2,30,000/- (రెండు లక్షల ముప్పై వేల రూపాయలతో)ముఖ్యంగా ఆలయానికి అవసరమైన గ్రిల్స్‌తో పాటు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో రెండు గ్రామాల ప్రజలు సుఖశాంతులతో,



ఆయురారోగ్యాలతో ఉండాలని, దేవుని పడకల్ మరియు పడకల్ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సునీత దోశారి ప్రభాకర్ రెడ్డి, కానుగుల అనిత మల్లేష్, ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్, మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్, వార్డు సభ్యులు స్వామి గౌడ్, సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య, నరసింహ లతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు పునఃచెల్లింపు బకాయిలు వెంటనే విడుదల చేయాలి





**●జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**(జన సముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా, సెప్టెంబర్ 7:**
ఫీజు పునఃచెల్లింపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలోని విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు పునఃచెల్లింపు బకాయిలను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.14 వేల కోట్ల ఫీజు పునఃచెల్లింపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు మనాల కిషన్, ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దువ్వాక శివ మహారాజ్, సంయుక్త కార్యాచరణ కమిటీ జగిత్యాల నియోజకవర్గ బాధ్యులు మ్యదాబోయిని రాజారాం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, శ్యామ్ సుందర్, బింగి అరుణ్ నేత, జలజ, సామ్రాట్, గంగాధర్, ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకపాక కొటేష్, ధర్మ సమాజ్ పార్టీ కోశాధికారి ఉపేంద్ర మహారాజ్, కార్యదర్శి బాలే అశోక్, బాబు మహారాజ్, తిరుపతి, ప్రణీత్, గంగారాజం, రమేష్ జానీ, పోచరాజు, ప్రశాంత్, బీర్పూర్

# ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి -- మెట్పల్లి**
ముక్కెర సతీష్ కుమార్
మెట్పల్లి: జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి లింబద్రి సూరి, లింబద్రి వంశీ -- ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్‌ల ఆధ్వర్యంలో ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
మెట్పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లివిన మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం మెట్పల్లి పట్టణంలోని ఇందిరానగర్ 3వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని



సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు.
కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో లిమెట్పల్లి మున్సిపల్ అధ్యక్షులు లంక శ్రీకాంత్, ఎర్ర మణిదీప్, తాండ్ర శ్రీనివాస్‌లి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి,

**•రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7, 2026:**
జిల్లాలో చేపట్టిన ఎస్. ఐ. ఆర్, ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎ.ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్-2026 లో భాగంగా జిల్లాలో 1 లక్షా 70 వేల మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులు జనరేట్ చేయడం జరిగిందని, జనరేట్ చేసిన 1 లక్షా 10 వేల నోటీసులు పంపిణీ చేసి, మిగిలిన 60 వేల నోటీసులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3 ఈ.ఆర్.ఓ. లు, 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు, అదనంగా కేటాయించబడిన 18 ఎ.ఈ.ఆర్.ఓ.లు ఎస్ ఐ ఆర్ సంబంధిత క్లెయిమ్స్ & అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని





తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన 11 డాక్యుమెంట్లలో నుంచి మాత్రమే సంబంధిత ఓటర్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నోటీసుల జారీ, సంబంధిత డాక్యుమెంట్ల సమర్పణ తదితర అంశాలపై మరొకసారి శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎ.ఎస్.డి. జాబితాను సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్లకు అందించాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు జారీ అయిన ఓటర్లు సమర్పించాల్సిన డాక్యుమెంట్లపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో కలిసి ఎ ఈ ఆర్ ఓ లు, అదనపు ఎ ఈ ఆర్ ఓ లతో ఎస్ ఐ ఆర్- 2026 ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్ లకు నియమ నిబంధనలపై శిక్షణ నిర్వహించాలని తెలిపారు. నో మ్యాపింగ్, అనమోలీస్, ఎ ఎస్ డి జాబితాను సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ కు ప్రతిరోజు కొంత సమయం ప్రత్యేకంగా కేటాయించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ నిబంధనలను అనుసరించి త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అంతకుముందు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా ను జిల్లా కలెక్టర్, అదనపుశ్రీ కలెక్టర్(స్థానిక సంస్థలు), ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నస్పూర్ లో గల 250, 251, 252, 253 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ను అవమానిస్తే సహించం వైస్ చైర్ పర్సన్

## జూపల్లి ఘాటు వ్యాఖ్యలు

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట:**
దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్‌ను అవమానించేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ జూపల్లి రమేష్ బాబు అన్నారు. అశ్వారావుపేటలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్పీకర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. తాతా మధు వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి సభా నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలని జూపల్లి రమేష్ బాబు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి, శాసనసభ గౌరవానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, సభా గౌరవాన్ని కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తుమ్మ రాంబాబు, కౌన్సిలర్లు మిండా హరిబాబు, నార్లపాటి దివాకర్, అల్లాడి రామారావు, కాంగ్రెస్ నాయకులు బండి చెన్నారెడ్డి, నారాయణపురం ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, ఆసుపాక యువ నాయకులు ఎస్కే కరీం, వీరనాల నాగు, నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సీహెచ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి,

**•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7, 2026:**
వానాకాలం 2026-27 సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కొరకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మెప్మా, డి సి ఎం ఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ వానాకాలం 2026- 27 కు సంబంధించి జిల్లాలో అవసరమైన గోదాములను గుర్తించి సిద్ధం చేయాలని, సంబంధిత ఏజెన్సీ లతో సన్నాహక సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశాలలో చదునుగా ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేసేలా చూడాలని, జిల్లాలో అక్టోబర్ 1వ తేదీ నాటికి



సంబంధిత ఏజెన్సీలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలని, అక్టోబర్ 1వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పి సి ఎస్ ఎ పి అప్లికేషన్ లో 16 ప్రశ్నలకు రియల్ టైం ఫోటోస్ నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల రీ కన్ఫేషన్ త్వరితగతిన పూర్తి చేయించాలని, వానాకాలం సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆన్ లైన్ ప్రకారం ట్రక్ షీట్స్ జనరేషన్, గోనె సంచుల నిర్వహణ, లారీలకు జియో టాగింగ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సబితారెడ్డి ని అడ్డుకోవడం దుర్మార్గం

**•ప్రజల తరపున ప్రశ్నించేందుకు వెళ్తే అడ్డుకుంటారా?**

**•బీఆర్ఎస్ నేత సామ మహేందర్‌రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది శ్రీకాంత్ గుప్తా (సెప్టెంబర్ 7)జనసముద్రం**
ప్రజా సమస్యలను శాసనసభలో ప్రస్తావించి, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం సెక్రటరీ సామ మహేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకు



అవమానకరమన్నారు.

అసెంబ్లీ ప్రజల సమస్యలను చర్చించే పవిత్రమైన వేదిక అని, అక్కడ ప్రజల తరపున ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులనే అడ్డుకోవడం ఏ ప్రజాస్వామ్యమని సామ మహేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతును అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మహిళా ఎమ్మెల్యే పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు మరింత బాధాకరమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

సబితా ఇంద్రారెడ్డిని అవమానించిన ఘటనకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో వారి బాధ్యత కూడా అని సామ మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7, 2026:**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి .చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం యాపల్ ప్రాంతానికి చెందిన గాజుల ఈశ్వరి తన భర్త చనిపోయారని, దినసరి కూలీగా పనిచేస్తూ తన పిల్లలను పోషించుకుంటున్నానని నిరుపేద అయిన తనకు రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం తెలంగాణ నగర్ కు చెందిన బి.కస్తూరి తన ఇంటి ముందు ఉన్న విద్యుత్ స్తంభానికి ఏర్పాటుచేసిన సపోర్టు వైరు ప్రమాదకరంగా ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.





హాజీపూర్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గడ్డం ముకుందర్ రెడ్డి తనకు గల వ్యవసాయ భూమిని ఎల్లంపల్లి ప్రాజెక్టులో రికార్డు నుండి తొలగించారని, రైతుబంధు, రుణమాఫీ రాకపోవడంతో నష్టపోతున్నానని, రికార్డులు సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కల్లు సునీత తాను నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన పూసం రత్తుబాయి తాను జి.ఎన్.ఎం. పూర్తి చేశానని, చందారం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తల సేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ తమ దరఖాస్తులో ప్రతినెల 1 వేయి యూనిట్ల రక్తం సేకరించే విధంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి వార్షిక రక్తదాన క్యాలెండర్ రూపొందించడంతో పాటు ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం విద్యానగర్ కు చెందిన మాచర్ల చైతన్య తాను విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్నానని, ఆర్డర్ కాపీ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి,





**•రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7, 2026:**
ఎస్.ఐ.ఆర్, లో భాగంగా నోటీసుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు , ఎ.ఈ.ఆర్.ఓ లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా నో మ్యాపింగ్, అనామోలీస్ జాబితాకు సంబంధించిన ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, నోటీసుల జారీ అనంతరం భారత ఎన్నికల సంఘం ద్వారా పేర్కొనబడిన డాక్యుమెంట్ల ద్వారా పరిశీలన చేసి ప్రక్రియని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత ఈ.ఆర్.ఓ. లు కార్యాచరణ ప్రకారం హియరింగ్ ఏర్పాటుచేసి సరైన డాక్యుమెంట్లను మాత్రమే పోర్టల్ లో నమోదు చేసేలా కృషి చేయాలని, జిల్లా ఎన్నికల అధికారులు తమ లాగిన్ లో త్వరగా క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ సంబంధిత హెల్ప్ డెస్క్ లను జిల్లా స్థాయిలో, ఈ.ఆర్.ఓ. కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని, బూత్ స్థాయి అధికారులు నోటీసులు అందించిన వెంటనే సమర్పించవలసిన డాక్యుమెంట్లపై ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 70 శాతం నోటీసులు అందించడం జరిగిందని, మిగిలిన నోటీసులు కూడా త్వరలోనే పూర్తిగా అందిస్తామని తెలిపారు. హియరింగ్ కార్యాచరణ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, ఓటర్లు సరైన డాక్యుమెంట్లు సమర్పించేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్ ఉన్న నో మ్యాపింగ్, అనామోలీస్ సంబంధిత ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో ఆరోగ్యకరమైన మాతృత్వానికి అంగన్వాడీల భరోసా.

**•బిజీకొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతం.. గర్భిణులకు పోషకాహారంపై అవగాహన.**

**•భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**అశ్వాపురం, సెప్టెంబర్ 7(జన సముద్రం న్యూస్)**

పోషకాహార వారోత్సవాల్లో భాగంగా బిజీకొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణికి అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణుల ఆరోగ్యం,



తల్లీబిడ్డల సంక్షేమం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది గర్భిణులకు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలను సాధిస్తాడని, ఈ దశలో పోషకాహారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య, అంగన్వాడీ టీచర్ ఏ. శైలజ, ఆశా వర్కర్, పాఠశాల ఉపాధ్యాయురాలు, గర్భిణులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణికి సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, ఆరోగ్యకరమైన మాతృత్వం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. పోషకాహార వారోత్సవాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 17 దరఖాస్తుల స్వీకరణ.

**జన సముద్రం న్యూస్ పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 7.**
పినపాకమండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ 9, పంచాయతీరాజ్ 3, గృహ నిర్మాణశీ 3, ఇరిగేషన్ 1, అటవీ 1, వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై 17 దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి,



సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తుదారులకు అధికారులు రసీదులను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు, అధికారులకు మధ్య సమస్యల పరిష్కారానికి

# మణుగూరులో 'గ్యాంగ్' గర్జనకు బ్రేకులు ఎప్పుడు...! : మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 7.**

**- గంజాయి.. డ్రగ్స్.. రాష్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం మోపాలి.**

**- మహిళలు, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేయాలి.**

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం.**

మణుగూరు పట్టణంలో కొంతకాలంగా యువకులు గ్యాంగులుగా సంచరిస్తున్నారనే ఆరోపణలు, గంజాయి--మాదకద్రవ్యాల వినియోగంపై వస్తున్న ఫిర్యాదులు, రాష్ డ్రైవింగ్‌తో మహిళలు, విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆందోళనల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు.

ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల మణుగూరులో యువకుడు శివ మృతి చెందిన ఘటన ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలను వెలికితీసేందుకు సమగ్ర



దర్యాప్తు చేపట్టి, ఎవరైనా బాధ్యులుగా తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**- కాలేజీలు వదిలే వేళ.. రోడ్లపై 'రేస్'లా..!**

సాయంత్రం 4 గంటల సమయంలో కాలేజీలు వదిలే వేళ, కొంతమంది యువకులు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు కలిసి ప్రయాణిస్తూ రాష్ డ్రైవింగ్ చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని దుర్గ తెలిపారు. దీంతో మహిళలు, విద్యార్థినులు రోడ్లపై ప్రయాణించేందుకు భయపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. "టూ వీలర్ చలాన్లపై చూపుతున్న శ్రద్ధలో కొంతైనా గంజాయి, డ్రగ్స్, గ్యాంగ్ కార్యకలాపాలు, రాష్ డ్రైవింగ్, మహిళల భద్రతపై చూపాలి" అని ఆమె పోలీసు అధికారులను కోరారు.

**- యాంటీ డ్రగ్' టీమ్‌లు రంగంలోకి రావాలి :**

మణుగూరు పట్టణంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, సరఫరాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైతే ప్రత్యేక యాంటీ-డ్రగ్ పోలీసు



బృందాలను ఏర్పాటు చేయాలని దుర్గ డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్యాంగులుగా తిరుగుతున్న యువకుల కార్యకలాపాలపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక పోలీసు టీమ్‌లను ఏర్పాటు చేసి, కాలేజీలు, విద్యార్థినులు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో పోలీసు గస్తీని పెంచాలని కోరారు.

**- పోలీసు పోస్టింగులపైనా సమీక్ష అవసరం:**

ఒకే ప్రాంతంలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది పోస్టింగులను నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులు సమీక్షించాలని ఆమె సూచించారు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. "మణుగూరులో 'గ్యాంగ్' అనే భయపెట్టే సంస్కృతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి భయం లేకుండా రోడ్లపై తిరిగే పరిస్థితి కల్పించాలి. ప్రజల భద్రత విషయంలో ఇకపై నిర్లక్ష్యానికి తావుండకూడదు. గంజాయి, డ్రగ్స్, రాష్ డ్రైవింగ్, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి" అని పాల్వంచ దుర్గ స్పష్టం చేశారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు.

**●తాతా మధు వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**●భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**కరకగూడెం, సెప్టెంబర్ 7 (జనసముద్రం న్యూస్):**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్--రాజీవ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ



ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనదని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. రాజకీయ భేదాలు ఉండవచ్చని, అయితే శాసనసభ గౌరవాన్ని, స్పీకర్ పదవి ఔన్నత్యాన్ని ప్రతి ప్రజాప్రతినిధి కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. శాసనసభ ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారాలు చూపించాల్సిన ప్రజాస్వామ్య వేదిక అని, సభలో అనుచితంగా వ్యవహరించడం తగదన్నారు. నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ బాధ్యత, హుందాతనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, నాగబండి వెంకటేశ్వర్లు, చౌలం కేశవరావు, కల్తి విజయ్, పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# అధికారం అంటే హోదా కాదు ప్రజల పట్ల సంపూర్ణ బాధ్యత

**●నాయకత్వ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**●ఎకనామిక్స్ టైమ్స్ పత్రిక కథనంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అభినందనలు తెలిపిన తెదేపా శ్రేణులు**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 7**

రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

నాయకత్వ నైపుణ్యాల పెంపుకు ప్రజాక్షేత్రంలో మెరుగైన సేవలు అందించేందుకు నాయకత్వ శిక్షణా తరగతులు దోహదపడతాయని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ దిశానిర్దేశంలో లీడర్ షిప్ కాంక్లేవ్ నాయకత్వ శిక్షణా తరగతులు కార్యక్రమాన్ని




నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సౌజన్యంలో నిర్వహించిన సమావేశంలో తొలుత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు, రేపు రెండు రోజులుపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ -2047 లో భాగంగా నియోజకవర్గాన్ని అని రంగాల్లో ముందుకు నడిపేందుకు ఈ శిక్షణ తరగతులు చాలా మంచిగా దోహదపడతాయని పేర్కొన్నారు. సమర్థవంతమైన పాలన ప్రజా రంజక పాలన కేవలం కూటమితో మాత్రమే సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహం గా ప్రజాక్షేత్రంలో ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం ఒక శక్తివంతమైన ఔషధం లాగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని నియోజక అభివృద్ధికి తెదేపాతో నిర్ణయాలతోనే సరికొత్త అధ్యాయం రాబోతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఎకనామిక్స్ టైమ్స్ పత్రిక గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై రాసిన కథనానికి ఆయన్ని తెదేపా శ్రేణులు అభిందించారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల పోలవరం జిల్లా ఇంచార్జి కుడిపూడి సత్తిబాబు, పొలిట్ బ్యూరో సభ్యులు , మంత్రులు , ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు పట్టం....

# అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు తో సత్కారం

**●కానిస్టేబుల్ విజయ్ కుమార్ సేవా కార్యక్రమాలు..**

**●సొంత ఖర్చులతో యువతకు శిక్షణ...**

**●యువత చెడు మార్గంలో వెళ్లకుండా దిశా నిర్దేశం..**

**●సమాజ సేవకు తగిన గుర్తింపు.. అంటూ పలువురి అభినందనలు**

**(జన సముద్రం న్యూస్)**

**జగిత్యాల జిల్లా, ఆగస్టు 07:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నల్లాల విజయ్ కుమార్ కు లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ (అమెరిక) 2026 సామాజిక సేవా విభాగం లో అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు తో సోమవారం రోజున యూనివర్సిటి అధికారుల చేతుల మీదుగా (మహారాష్ట్ర) పూనే లో మెమొంటో మెడల్ సీల్డు తో సత్కరించారు.




విజయ్ కుమార్ కానిస్టేబుల్ గా పనిచేస్తు యువకులకు తన స్వంత ఖర్చులతో కానిస్టేబుల్ కోచింగ్ ఇప్పించగా అందులో నలుగురికి ఉద్యోగాలు, వచ్చాయని తెలిపారు. మరియు ప్రభుత్వ స్కూల్ లలో 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ, గుడుంబా నిర్మూలన లో ముఖ్య పాత్ర పోషించి యువత తొ మమేకమై వాళ్ళని చెడు మార్గంలో వేళ్ళకుండా ఎప్పటికప్పుడు వాళ్ళతో మాట్లాడుతూ క్రీడల వైపు మళ్ళించారు, స్వంత ఖర్చులతొ రోడ్లపై గుంతలు పూడిపించడం, కొన్ని గ్రామాలలో వర్షాకాలం మందోటల దగ్గర దోమలు తయారు అయ్యి ప్రజలకు మలేరియా, డెంగ్యూ, జ్వరాలు రాకుండ 40 నుండి 45 ట్రాక్టర్ల మట్టి కొట్టించి చదును చేపించడం జరిగింది, కళా బృందాలతొ గ్రామాలలో ప్రజలకు మూఢనమ్మకాలు, చదువు, అంటరానితనం నిర్మూలన గురించి అవగాహనా మరియు చైతన్య పరిచే విధంగా కార్యక్రమాలు చేయడం, ఇంకా పలు రకాల సేవలను అందించడం జరిగింది, అందుకు గాను విజయ్ కుమార్ కు అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డ రావడం పట్ల పలువురు అభినందించారు తనకు అవార్డు రావడానికి సహకరించిన యూనివర్సిటీ తెలంగాణ కో ఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ కు విజయ్ కృతజ్ఞతలు తెలిపారు

## తెలంగాణశాసనసభ స్పీకర్ పై ఎమ్మెల్సీ వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్న గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభమవుతున్న తొలి రోజున ఒక ఎమ్మెల్సీ అసెంబ్లీ స్పీకర్ పై అవమానకరంగా అనకూడని వినకూడని దుర్భాషలాడ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తిపై ఈ విధంగా బూతు పదాలు వాడతూ విమర్శించే వాళ్లకు తగిన ప్రాయశ్చిత్తం చేస్తే గాని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆయన తెలిపారు. దళితుల తో పాటు ఇతర ఏ వర్గాల వారి పై కూడా ఈ విధమైన చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తెలిపారు.

## జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీగా మంద భాస్కర్ మాదిగ

**●మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 07**

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీగా మంద భాస్కర్ మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా మంద భాస్కర్ మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నయ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంద భాస్కర్ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాచర్ల పురపాలక సంఘం లో జరిగిన బిఎల్వోలతో సమీక్ష సమావేశం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 07;**

పురపాలక సంఘంలో ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శపై బీ.ఎల్.ఓ లతో సమీక్ష సమావేశం మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమానికి సంబంధించి బూత్ లెవల్ అధికారులతో (బిఎల్వోల) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఆర్ఓ ఉ మున్సిపల్ కమిషనర్ డి. వేణు బాబు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మొత్తం 9,140 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా, ఇప్పటివరకు 6,010 మంది తమ వివరాలను ధృవీకరించుకున్నట్లు తెలిపారు. ఇంకా 3,332 మంది తమ సంబంధిత పత్రాలతో మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో తమకు కేటాయించిన బీఎల్ఓను సంప్రదించి ఓటరు వివరాల పునరుద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. సమయానికి అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పించని పక్షంలో, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటరు పేరు జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జ్ ఏఈఆర్ఓ డి.ఈ. రాములు నాయక్ , ఏఈ రాఘవేంద్రరావు , టీపీఓ నాగేశ్వరరావు మరియు బీఎల్ఓలు పాల్గొన్నారు.

## కొమ్మిరెడ్డి హనుమాయమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 7;**



మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అత్తయ్య, జూలకంటి శోభారాణి మాతృమూర్తి కొమ్మిరెడ్డి హనుమాయమ్మ గుంటూరు, విద్యానగర్‌లో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి వారికి సంతాపం తెలియజేస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# ఎమ్మెల్యే ఆగ్రహించిన మారని వైద్యాధికారుల తీరు...!

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 7.**

**- వైద్యాధికారి తీరుతో దిక్కుతోచని స్థితిలో రోగులు..!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యం కోసం రోగులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. పేద ప్రజల ఆరోగ్యం కోసం లక్షల రూపాయలతో సకల సదుపాయాలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్న కూడా వైద్యాధికారుల తీరు రోగులను ఇబ్బందులకు గురిచేస్తుంది. లక్షల రూపాయల ఖర్చుతో ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోలేని పేదవాడి కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినా కూడా సిబ్బంది నిర్లక్ష్యం వలన వైద్యం అందని పరిస్థితి నెలకొంది. గత కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఇంత జరిగినా కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిలో ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఇక్కడ





డాక్టర్ వస్తారో రారో తెలియని పరిస్థితి. సమయపాలన పూర్తిగా కరువైంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యాధికారి అందుబాటులో ఉండాలి. ఇది ప్రభుత్వ నిబంధన. కానీ పినపాకలో మాత్రం ఉదయం 11 గంటలైనా డాక్టర్ టేబుల్, కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. బయట మాత్రం వృద్ధులు, రోగులతో తల్లులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు.

**- రోగుల ఆవేదన...!**

"పొద్దున 9 గంటకే వచ్చాను బాబు, ఇప్పుడు 11అయింది. డాక్టర్ ఇంకా రాలేదు. నా సమస్య ఎవరికి చెప్పుకోవాలి అంటూ గడ్డంపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు , చిన్నారులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చాము, డాక్టర్ లేదు" అని వాపోయారు.

**- సిబ్బంది ఇచ్చిన సమాధానం..!**

ఈ విషయంపై అక్కడున్న సిబ్బందిని ప్రశ్నిస్తే "డాక్టర్ వస్తారో రారో మాకు తెలియదు, మాకు సమాచారం లేదు" అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. దీంతో రోగులు దిక్కుతోచని స్థితిలో వెనుదిరుగుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేక నరకయాతన పడుతున్నారు. ఇటీవల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు సకాలంలో హాజరు కావాలని, నిర్లక్ష్యం వీడాలని హెచ్చరించారు. అయినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిలో ఎలాంటి మార్పు లేదు. బయోమెట్రిక్ హాజరును వెంటనే అమలు చేసి, వైద్యాధికారి రోజూ సమయానికి హాజరయ్యేలా జిల్లా వైద్యశాఖ అధికారి చర్యలు తీసుకొని, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. పేద గిరిజన ప్రజలు నమ్ముకున్న ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కొయ్యూరులో చెక్‌డ్యామ్‌కు పొంచి ఉన్న ప్రమాదం!

- **అధికారుల నిర్లక్ష్యమే రైతుల పాలిట శాపమా?**
- **సమగ్ర విచారణ చేపట్టాలని గిరిజన రైతుల డిమాండ్**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 7**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో సాగు భూముల ఆయకట్టుకు సంబంధించిన చెక్‌డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూడికతీత పనుల సమయంలో సంబంధిత గుత్తేదారు, జేసీబీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి చెక్‌డ్యామ్ పొర్లుకట్టుకు సపోర్టుగా ఉన్న మట్టిని తొలగించడంతో కట్ట బలహీనపడిందని కొయ్యూరు మండల బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షుడు



గాలి దేముడు, కూనిశెట్టి రాజు ఆరోపించారు. అంతేకాకుండా సుమారు 1,500 హెక్టార్ల సాగు భూమికి నీరందించే కుడి కాలువను ఎత్తుగా చేసి, కేవలం 10 ఎకరాల వరకు మాత్రమే సాగవుతున్న ఎడమ కాలువను పల్లంగా మార్చారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ పనుల విషయంలో కొందరి నుంచి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని, దీనిపై అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని వారు కోరుతున్నారు. సమస్యపై ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా మండల కేంద్రంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు అందుబాటులో లేకపోవడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి జిల్లా పరిధిలోని సాగునీటి పనులకు సంబంధించిన అధికారులు ఇతర జిల్లా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తుండటంతో రైతులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన కాంట్రాక్టు పనులు జరుగుతున్న సమయంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. చెక్‌డ్యామ్, కాలువల పరిస్థితిపై ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, జరిగిన పనులపై సమగ్ర విచారణ నిర్వహించాలని, ఆయకట్టు భూములను పరిరక్షించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గిరిజన రైతాంగం డిమాండ్ చేస్తోంది.

## .పి-4 కార్యక్రమంలో భాగంగా వసంతవాడలో 13 మందికి కుట్టుమిషన్లు పంపిణీ చేసిన... శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 07,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం లో పి-4 కార్యక్రమంలో భాగంగా వేలేరుపాడు మండలం వసంతవాడ గ్రామంలో 13 మంది మహిళలకు కుట్టుమిషన్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అందజేశారు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలు కూడా బలోపేతం అవుతాయని అన్నారు. కుట్టుమిషన్ల ద్వారా ఇంటి వద్దే ఉపాధి పొందుతూ కుటుంబ ఆదాయానికి తోడ్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు, ప్రభుత్వం, సంబంధిత కార్యక్రమాల





ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,
వసంతవాడలో కుట్టుమిషన్లు అందుకున్న 13 మంది మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కుట్టుపని ద్వారా స్వయం ఉపాధి పొందాలని, ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆర్థిక స్వావలంబనకు అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని జగదీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు తమకు ఉపాధి కల్పించే ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కొవ్వాసు జగదీశ్వరికు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పి-4 సభ్యులు జగదీష్ సాయి రాజేంద్ర పోలవరం నియోజకవర్గం టిడిపి నాయకురాలు మడకం లక్ష్మి ఉప్పాటి వెంకట రావు బొరగం బుజ్జి దొర కొవ్వాసు శ్రీను గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# కనీస సౌకర్యాలకు దూరంగా ఆదివాసీ గ్రామాలు.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 7.**

మారుమూల ఆదివాసీ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పినపాక మండలంలోని సుందరయ్య నగర్ ఆదివాసీ గ్రామంలో చోటుచేసుకున్న ఘటన దీనికి నిదర్శనంగా నిలిచింది. గ్రామానికి చెందిన కోరం మంగయ్య అనే గిరిజనుడికి సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా అనారోగ్య సమస్య తలెత్తింది. దీంతో రహదారి మొత్తం బురదమయంగా ఉండటం తో అతడిని ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మంచంపై కట్టి మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారి సౌకర్యం లేకపోవడంతో అతడిని మోసుకుంటూ జానంపేట గ్రామం వరకు





తీసుకువచ్చినట్లు స్థానికులు తెలిపారు. అక్కడికి చేరుకున్న అనంతరం 108 అంబులెన్స్ రావడంతో మంగయ్యను వైద్య చికిత్స కోసం మణుగూరు తరలించినట్లు చెప్పారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి సకాలంలో వైద్యం అందించేందుకు అంబులెన్స్ గ్రామం వరకు చేరుకోలేని పరిస్థితి నెలకొనడం పట్ల గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు గ్రామంలోకి రాలేకపోవడంతో రోగులను మోసుకుంటూ ప్రధాన రహదారి వరకు తీసుకురావాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.
రెండు రోజుల క్రితం కోరం మంగయ్య తల్లి కోరం సమ్మక్క మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి సమీపంలో ఆసుపత్రి ఉండటంతో సాధారణంగా వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, అకస్మాత్తుగా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు రవాణా సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో ప్రాణాలపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సుందరయ్య నగర్‌లో జరిగిన ఈ ఘటనపై అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

# హామీలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

- **బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ హామీ ఏమైంది?**
- **వైసీపీ నేతల మండిపాటు**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 7**




కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అల్లూరి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు గాడి సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గాడి నాగమణి విమర్శించారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ.. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఆ హామీ అమలుకు నోచుకోలేదని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం సరికాదన్నారు. హామీలు అమలు చేయలేని పరిస్థితి ఉంటే ప్రజలకు ఎందుకు హామీలు ఇచ్చారని ప్రశ్నించారు. బీసీల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని వారు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం: బీఆర్ఎస్ నాయకులు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 07 జనసముద్రం న్యూస్**

మల్కాజిగిరి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి, గౌతమ్ నగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, మిర్జాలగూడ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి వెళ్లారు.
కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలన, 420 హామీల అమలుపై నిరసన కార్యక్రమాల్లో భాగంగా మల్కాజిగిరి ప్రజావాణిలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ను కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, వీధి దీపాల సమస్య, బస్తీ దవాఖానల ఏర్పాటు, వృద్ధులకు పింఛన్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, జేఏసీ వెంకన్న, చిన్న యాదవ్, టీఆర్ఎస్వీ నర్సింగ్, ప్రభాకర్ గౌడ్, కేబుల్ రమేష్, సతీష్, సుధాకర్, కోటేష్, శ్రీకాంత్, నవీన్, ఇబ్రహీం, కిట్టు, ఉపేందర్, అనితలక్ష్మి ఆనంద్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబిక సమేత వన మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

**మొగల్తూరు, సెప్టెంబర్ 7 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో వడయార్వీది సమీపంలో స్వయంభుగా వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత వన మల్లికార్జున స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చనలు తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

## చించినాడ బ్రిడ్జిపై ఆత్మహత్యలు నివారణకు చర్యలు చేపట్టాలి

**నరసాపురం సెప్టెంబర్ 07 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



చించినాడ బ్రిడ్జిపై అత్యవసర నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త నాగిడి రాంబాబు పీజీటీఆర్ఎస్‌లో నర్సాపురం ఆర్డీవో దాసిరాజుకు పి జి ఆర్ ఎస్ లో వినతిపత్రం అందజేశారు. ఇటీవల బ్రిడ్జిపై నుంచి పలువురు గోదావరిలో దూకి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేసేందుకు బ్రిడ్జిపై సీసీ కెమెరాలు, రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రాత్రివేళల్లో భద్రతను పెంచేందుకు పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బ్రిడ్జిపై భద్రతా చర్యలు చేపట్టడం ద్వారా ప్రమాదాలు, ఆత్మహత్యలను కొంతవరకు నివారించే అవకాశం ఉంటుందని రాంబాబు పేర్కొన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

## జేసి మొగిలి వెంకటేశ్వర్లు




**నెల్లూరు, సెప్టెంబర్ 07: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జేసి మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జేసి మొగిలి వెంకటేశ్వర్ల తో పాటు డిఆర్వో విజయకుమార్, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఇచ్చిన సమస్యల అర్జీలను వెంటనే పరిష్కరించాలని

## కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం అందజేసిన సీపిఐ నాయకులు





**జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 7:**

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని, గతంలో ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా కి, జాయింట్ కలెక్టర్ సంజన సింహ కి అర్జీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నర్సరావుపేట పట్టణంలోని కట్టల చెరువును అభివృద్ధి చేయాలని, హరిచంద్రాపురం - నకరికల్లు ఎత్తిపోతల పథకంకు నిధులు కేటాయించాలని, జిల్లా నలుమూలన ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, బెల్ట్ షాపులు తొలగించాలని, అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని తదితర సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, సిపిఐ నాయకులు సత్యనారాయణ రాజు, ఉప్పలపాటి రంగయ్య, రోడ్డ అంజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వైదన వెంకట్, నాగేశ్వరరావు, యు.రాజు, గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను నాయక్, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మరియ బాబు పార్థివ దేహానికి నివాళులు అర్పించి, ఆర్థిక సహాయం అందజేసిన కేశవరెడ్డి, మాజీ కౌన్సిలర్ సంతోష్ బాబు




**జనసముద్రంన్యూస్,మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, సెప్టెంబర్ 7;**

మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడి కాలనీ నందు ఆడెపు మరియబాబు అనారోగ్య కారణంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాచర్ల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి మరియబాబు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, మట్టి ఖర్చుల నిమిత్తం 10,000 రూ.లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మాజీ కౌన్సిలర్ సంతోష్ బాబు మట్టి ఖర్చుల నిమిత్తం గాను 5,000 రూ.లు ఆర్థిక సహాయం మరియబాబు కుటుంబానికి అందజేయటం జరిగింది.

# రోడ్డు మీద గుంతలు పూడ్చండి సారూ :

## డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 7 ;**



డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత బహుజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు



దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నుండి మండల కేంద్రమైన దుర్గి కి వెళ్ళే కంచరగుంట, కోలగుట్ల గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు మీద అక్కడక్కడ పాడై గోతులమయంగా ఉంది. ఈ రోడ్డు మార్గంలో నిత్యం స్కూల్ బస్ లు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు తిరుగుతుంటాయి. ఇక ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు వర్ణనాతీతం. కావున అధికారులు దృష్టి పెట్టి గోతులను పూడ్చాలని ఆర్&బి అధికారులను ఎస్సీ, ఎస్టీ అండ్ మానిటరింగ్ కమిటీ, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ కోరారు.

# అపిలేపల్లిలో తాగునీటి కటకట.. ప్రజల ఆందోళన.

## -తాగునీటి కోసం ప్రజల అవస్థలు.. అధికారుల తీరుపై ఆందోళన.



**కుందుర్పి, సెప్టెంబర్ 7, జనసముద్రం న్యూస్:**

కుందుర్పి మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గ్రామంలోని పలు ప్రాంతాలకు సక్రమంగా నీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజువారీ అవసరాలకు కూడా నీరు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. తాగునీటి సమస్యతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

ఇకనైనా అధికారులు స్పందించి గ్రామంలో నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి, తక్షణమే తాగునీటిని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

# ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- ఐజీపీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఐపీఎస్, ఉత్తరప్రదేశ్ డీఐజీ .హేమ్ రాజ్ మీనా ఐపీ ఎస్ కలిసి పర్యటన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల**






**నెల్లూరు, సెప్టెంబర్ 7, జనసముద్రం జిల్లాప్రతినిధి.**

జిల్లా లోనివెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం, న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్న నేపథ్యంలో, ఆయన పర్యటనకు సంబంధించి పటిష్ట బందోబస్ట్ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను SPSR నెల్లూరు జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా పరిశీలించింది.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సౌత్ కోస్టల్ రేంజ్, గుంటూరు శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, ఐపీఎస్ , ఉత్తరప్రదేశ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, సెక్యూరిటీ లైజన్ ఆఫీసర్ ఎం.హేమ్ రాజ్ మీనా, ఐపీ ఎస్ తో కలిసి జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల హెలిప్యాడ్, అక్షర విద్యాలయ ప్రాంగణం, అరుజున గ్రౌండ్, అడ్మినిస్ట్రేషన్‌బిల్డింగ్, స్కేటింగ్ రింక్/ఆడిటోరియం, స్వామి వివేకానంద విగ్రహం, సోమా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, స్వర్ణ భారత్ ట్రస్ట్ మరియు ముప్పవరపు ఫౌండేషన్ తదితర ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నిర్వహించనున్న కార్యక్రమాలు, భద్రతా విధులు, ప్రముఖుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, ప్రజలు మరియు విద్యార్థుల కదలికలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

పర్యటన కార్యక్రమాలపై సమగ్ర పరిశీలన

పర్యటనలో భాగంగా ఉదయం అక్షర విద్యాలయం అరుజున గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ముఖ్యమంత్రి చేరుకోనున్నారు. అనంతరం అక్షర విద్యాలయ పరిపాలనా భవనం వద్దకు చేరుకుని సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, విద్యార్థులను పలకరించనున్నారు.

తదుపరి స్కేటింగ్ రింక్/ఆడిటోరియం వద్దకు చేరుకుని స్వామి వివేకానంద విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సోమా స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించనున్నారు. మధ్యాహ్న భోజన స్వర్ణ భారత్ ట్రస్ట్, వెంకటాచలంకు చేరుకుని, పరిపాలనా భవనం వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, స్వర్ణ భారత్ ట్రస్ట్ మరియు ముప్పవరపు ఫౌండేషన్ను సందర్శించనున్నారు.అనంతరం మధ్యాహ్నం స్వర్ణ భారత్ ట్రస్ట్ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు.

కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన, జాతీయ గీతం/జాతీయ గానం, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వర్ణ భారత్ ట్రస్ట్‌పై ఆడియో-విజువల్ ప్రదర్శన, స్వాగత ప్రసంగం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం ప్రజాప్రతినిధుల అభినందనల తరువాత ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ , అలాగే భారతదేశ మాజి ఉపరాష్ట్రపతి ముప్పవరపు. వెంకయ్య నాయుడు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. చివరగా వందన సమర్పణతో కార్యక్రమం ముగియనుంది.

భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ పలు సూచనలు

పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి భద్రత, కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజలు, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, అధికారులకు సూచించారు.

పర్యటనలోని ప్రతి కార్యక్రమ స్థలాన్ని ముందస్తుగా క్షుణ్ణంగా పరిశీలించి, ప్రవేశనిష్క్రమణ ప్రాంతాలు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, ప్రజలు మరియు విద్యార్థుల కదలికలు, వేదిక పరిసరాలు, హెలిప్యాడ్ ప్రాంతం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

అలాగే వివిధ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమం ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో ఉన్న ప్రతి అధికారి మరియు సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను అప్రమత్తంగా, సమన్వయంతో నిర్వహించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీమతి సి. హెచ్. సౌజన్య ,నెల్లూరు రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాస్ రావు , నెల్లూరు ఆర్డీఓ, వెంకటాచల సత్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇతర సబ్ డివిజన్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్స్,పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా, సురక్షితంగా మరియు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపడుతోందనీ తెలిపారు.

# ముదిరాజ్ విద్యార్థిని చదువు కోసం..

## మూడు లక్షల 50 వేలు సహాయం అందించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, గురజాల, సెప్టెంబర్ 7:**




“నిరుపేద“ పోతురాజు వెంకటేశ్వర్లు“ ముదిరాజ్“ గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ను కలసి తన ఆర్థిక స్థితి చెప్పిన రెండో రోజే పోతురాజు ఇంటి తలుపు తట్టి.. ఇంజనీరింగ్ చదువుతున్న నాగ మల్లేశ్వరి మూడేళ్ల చదువు కోసం మూడు లక్షల 50 వేలు అందిస్తూ... కుటుంబ ఖర్చుల కోసం మరో 50 వేలు తక్షణ సహాయాన్ని అందించి... “ముదిరాజుల “జాతి పట్ల మంచి మనసు మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే యరపతినేని కి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే... పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం. మాచవరం మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోతురాజు వెంకటేశ్వర్లు ముదిరాజ్ గ్రామంలో రాజకీయంగా అన్ని వర్గాల్లో పట్టున్న మంచి నాయకుడిగా పేరు పొందాడు. మావోయిస్టు ఉద్యమ సమయంలో రాజకీయ పార్టీ నాయకులు భయంతో గ్రామ విడిచి వెళ్లిన పోతురాజు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాత్రం ధైర్యంగా ఉండి టిడిపి తరపున పార్టీకి అండగా నిలిచాడు. కాల క్రమంలో ఆర్థిక ఇబ్బందులు పడుతూ మనవరాలు నాగ మల్లేశ్వరిని ఇంజనీరింగ్ విద్యను చదివించలేక డబ్బుల కొసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లాడు. వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆర్థిక పరిస్థితికి చలించిన ఎమ్మెల్యే వెంటనే రెండవ రోజు స్వయంగా గోవిందాపురం గ్రామంలోని వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి మల్లేశ్వరి చదువుకు ఎంత ఖర్చు అవుతుందో అడిగి తెలుసుకొని మూడు సంవత్సరాలకు కలిపి మూడు లక్షల 50 వేల రూపాయలు అందిస్తానని చెప్పి, కుటుంబ పోషణ కొరకు తక్షణమే 50వేల రూపాయలు నగదును అందించి ముదిరాజుల జాతి పట్ల ఆయన మంచితనం చాటుకుని ముదిరాజ్ జాతి పక్షపాతిగా మరోసారి నిరూపించుకున్న ఆయన సేవ భావం, ఆయన నాయకత్వాన్ని“ సీనియర్ జర్నలిస్ట్ “ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టేటి రాజేంద్రప్రసాద్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గువ్వల సైదయ్య ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునగాల శ్రీనివాసరావు ముదిరాజ్ , ముదిరాజ్ మహాసభ పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులు నార బోయిన నరసింహారావు ముదిరాజ్, బుధవారం మహాసభ మండల నాయకులు గోగుల సైదులు ముదిరాజ్ మాజీ సర్పంచి పోతురాజు వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా దాచేపల్లి మున్సిపాలిటీలో కోటి రూపాయల విలువైన ఎకరం స్థలాన్ని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అందించాడని, అలాగే లైన్ సిటీ పిడుగురాళ్ల బైపాస్ రోడ్ లో 75 లక్షల విలువైన 25 సెంట్లు స్థలాన్ని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అందించాడని అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని, ఇలాంటి ఆర్థిక సహాయ, సహకారాలు అందించిన యరపతినేని శ్రీనివాసరావు కి ముదిరాజ్ జాతి మొత్తం రుణపడి ఉంటుందని వారు తెలియజేశారు.

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీపరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా అవసరాల కోసం భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మేడిగడ్డ తాండ ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఆమనగల్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జైరాం విజయ్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

**ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ..**

మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘం భవనం, అంగన్‌వాడీ కేంద్రం, వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో పాటు భవిష్యత్తులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రస్తుతం సరైన స్థలం అందుబాటులో లేదని తెలిపారు.

గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మేడిగడ్డ తాండ శివారు పరిధిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి గ్రామపంచాయతీకి కేటాయించాలని కోరారు. ముఖ్యంగా సర్వే నంబర్ 556లో 3.0300 గుంటల భూమి, సర్వే నంబర్ 591లో 2.0100 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా అవసరాలకు సంబంధించిన భవనాల నిర్మాణానికి కేటాయించాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు.

గ్రామపంచాయతీపరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సేవా కేంద్రాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, ప్రభుత్వ సేవలను పొందేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్, సీతారాం, జయందర్, కవిత మణిపాల్, సితి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం ,సెప్టెంబర్,08,2026


# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదవ రోజుకు చేరిన ప్లంబర్ యూనియన్ నిరాసాన దీక్ష అంబేద్కర్ చౌరస్తా వద్ద




**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7**

ప్లంబర్ యూనియన్ గత ఐదు రోజుల నుండి నిరాసాన దీక్షకు మద్దతుగా మదీనా ప్లంబర్ శానిటరీ షబ్బీర్ స్వప్న ఎలక్ట్రానికల్ శానిటరీ పూలమాలవేసి మద్దతు తెలిపారు ఈరోజు ప్లంబర్ యూనియన్ సభ్యులు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లలో ఉపాధి కల్పిస్తామని చెప్పారు జిల్లాల వారీగా మండల వారీగా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జీడి రాజకుమార్ మాదాస్ దేవయ్య హాజీమ్ సందీప్ మౌలానా నల్ల మురళి సతీష్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# అన్నాస్‌పల్లిలో వైభవంగా ఎల్లమ్మ పోచమ్మ బోనాలు



**కడ్తాల్ న్యూస్ (సెప్టెంబర్ 7) జనసముద్రం**

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్నాస్‌పల్లి గ్రామంలో ఎల్లమ్మ పోచమ్మ బోనాల వేడుకలు ఆదివారం రంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యువ నాయకులు కాల శివ(గణేష్ మొబైల్ షాప్)లింగంపల్లి రాఘవేందర్, లింగంపల్లి శివప్రసాద్, నేనావత్ నవీన్, పోతుగంటి బన్ని, దాసర్లపల్లి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీ ఎంఆర్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, దళితరత్న అవార్డు గ్రహీత కంద పెద్ద నర్సింహ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామంలో భక్తి శ్రద్ధలతో జరిగిన బోనాల వేడుకలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

## కడ్తాల్‌లో లింగంపల్లి మహేష్ టీ స్టాల్ ప్రారంభం




**కడ్తాల్ న్యూస్ (సెప్టెంబర్ 7)జనసముద్రం**

మండల కేంద్రంలో లింగంపల్లి మహేష్ నూతనంగా ఏర్పాటు చేసిన "చాయ్ దోస్త్ టీ షాపు " టీ స్టాల్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్ఎన్ రెడ్డి, కంబాల పరమేష్, కంద పెద్ద నర్సింహులు పాల్గొని మహేష్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

నేటి యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. చిన్న వ్యాపారంతో ప్రారంభించి కష్టపడి అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. యువతకు స్వయం ఉపాధి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో దాసు, క్యాతిక మహేష్, ఇమ్రాన్ బాబా, మణి (బి ఆర్ ఎస్ )పలువురు యువకులు, స్థానికులు పాల్గొని మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# పల్నాడు జలవనరుల శాఖ ఎస్ఇగా రమేష్

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 07**

ఎన్ఎస్‌జేఎస్ఒ అండ్ ఎం డివిజన్, మాచర్లలో కార్యనిర్వాహక ఇంజనీరుగా విధులు నిర్వర్తిస్తున్న టీ. రమేష్ కు లింగంగుంట్ల సర్కిల్ ఇంజనీరుగా ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. నరసరావుపేట జలవనరుల శాఖ కార్యాలయంలో ఆయన సోమవారం ఈ బాధ్యతలు స్వీకరించారు.

# ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఘన స్వాగతం



**నెల్లూరు, సెప్టెంబర్ 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

స్వర్ణభారతి ట్రస్ట్ 25 వసంతాల సేవోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెంకటాచలంలోని అక్షర విద్యాలయానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్‌కు ఘన స్వాగతం లభించింది.

సోమవారం ఉదయం 11.40 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో అక్షర విద్యాలయంలోని హెలిప్యాడ్‌కు చేరుకున్న యోగి ఆదిత్యనాథ్‌కు మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, మంత్రులు పొంగూరు నారాయణ, సత్యకుమార్ యాదవ్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ కామినేని శ్రీనివాసులు, మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపా వెంకట్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం మధ్యాహ్నం 4 గంటలకు కార్యక్రమాన్ని ముగించుకుని బయలుదేరిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

## ఎల్‌డీఎం ఎస్. మణిశేఖర్

**నెల్లూరు, సెప్టెంబర్ 7: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

పీఎం విశ్వకర్మ పథకం కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు ప్రత్యేక బ్యాంకింగ్ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్. మణిశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబర్ 8వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు పొదలకూరు ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా సెప్టెంబర్ 10వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు వింజమూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక బ్యాంకింగ్ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంబంధిత బ్యాంకు, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

పీఎం విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న చేతివృత్తిదారులు, కళాకారులు తమ దరఖాస్తులకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలతో శిబిరాలకు హాజరై, రుణ మంజూరు ప్రక్రియను పూర్తి చేసుకుని ఈ అవకాశాన్ని దరఖాస్తులకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలతో శిబిరాలకు హాజరై, రుణ మంజూరు ప్రక్రియను పూర్తి చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్‌డీఎం ఎస్. మణిశేఖర్ కోరారు.

కెనరా బ్యాంకు, జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# స్వర్ణభారత్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం- మంత్రి నారాయణ





**- వెంకయ్యనాయుడు వ్యక్తి కాదు- ఓ వ్యవస్థ.**

**- ఆయన ఆలోచనల నుంచి స్వర్ణభారత్ ట్రస్ట్ పురుడు పోసుకొంది .**

**- పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు-గ్రామీణ యువత నైపుణ్యాలు పెంపొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.**

**- 25 ఏళ్ళుగా సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.**

**- రజతోత్సవ వేడుకల్లోస్వర్ణభారత్ ట్రస్ట్ సేవలను కొనియాడిన మంత్రి నారాయణ**

**నెల్లూరు,సెప్టెంబర్ 7: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

సమాజ సేవే లక్ష్యంగా గత 25 ఏళ్లుగా స్వర్ణభారత్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ రజతోత్సవ వేడుకల్లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడులతో కలిసి మంత్రి నారాయణ వేదిక పంచుకున్నారు.

అంతకు ముందు హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు మంత్రి నారాయణ పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్షర విద్యాలయం ప్రాంగణంలోని సోమా స్కిల్ సెంటర్‌ను యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి సందర్శించి, విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**25 ఏళ్లుగా సేవా ప్రస్థానం**

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మానసపుత్రికగా స్వర్ణభారత్ ట్రస్ట్ 2001లో ప్రారంభమైందని మంత్రి నారాయణ తెలిపారు. సమాజానికి, జన్మనిచ్చిన ప్రాంతానికి తన వంతుగా ఏదైనా చేయాలనే సంకల్పంతో ఏర్పాటైన ఈ సంస్థ నేడు లక్షలాది మంది పేదలు, మహిళలు, రైతులు, గ్రామీణ యువత జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.నెల్లూరుతో పాటు విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల్లోనూ సేవా కార్యక్రమాలను విస్తరించి ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని పేర్కొన్నారు. వెంకయ్యనాయుడు స్నేహితుడు కామినేని వెంకటేశ్వర్లు ఛైర్మన్‌గా, ఆయన కుమార్తె శ్రీమతి దీపా వెంకట్ మేనేజింగ్ ట్రస్టీగా సేవలు అందిస్తున్నారని తెలిపారు.

**పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు**

పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు.గ్రామీణ యువతనైపుణ్యాలను అభివృద్ధి చేయాలి,అన్నదాతలు ఆధునిక వ్యవసాయ విధానాలతో ఆర్థికంగా బలపడాలి,పేదలకు నాణ్యమైన వైద్యం అందాలి,మహిళలు సాధికారత సాధించి ఆర్థికంగా ఎదగాలి అనే లక్ష్యాలతో ట్రస్ట్ ముందుకు సాగడం అభినందనీయమని మంత్రి నారాయణ అన్నారు.

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండా, విదేశాల నుంచి ఎటువంటి సాయం తీసుకోకుండా 25 ఏళ్లుగా సేవా కార్యక్రమాలను కొనసాగించడం స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రత్యేకత అని చెప్పారు.

**విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట**

స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత సైబర్ గ్రామీణ్ శిక్షణ కేంద్రం, గ్రామీణ ఆరోగ్య సేవా కేంద్రం, ఉచిత దంత వైద్యశాల, ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంతో గ్రామీణ కంటి వైద్య కేంద్రం, పశువైద్యశాల వంటి సేవలు అందుతున్నాయని మంత్రి వివరించారు.అదేవిధంగా సీబీఎస్ఈ విధానంలో అక్షర విద్యాలయం, రాష్ట్ర సిలబస్ ఆధారంగా స్వర్ణభారతి విద్యామందిర్, వృద్ధాశ్రమం, పారిశ్రామిక ప్రముఖులు, నిపుణులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ సమాజంలోని వివిధ వర్గాలకు సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు.

**వెంకయ్యనాయుడు ఓ వ్యక్తి కాదు- ఓ వ్యవస్థ**

వెంకయ్యనాయుడు కేవలం ఒక వ్యక్తి కాదు,ఆయన ఒక వ్యవస్థ అని మంత్రి నారాయణ కొనియాడారు. తెలుగుజాతి గర్వించదగ్గ జాతీయ నాయకుడిగా, విలువలకు నిలువెత్తు నిదర్శనంగా ఆయన నిలిచారని అన్నారు.రాజకీయ వారసత్వం లేకుండా సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి, దేశంలో రెండో అత్యున్నత రాజ్యాంగబద్ధ పదవైన భారత ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

నెల్లూరు జిల్లాలోని ఓ మారుమూల ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన వెంకయ్యనాయుడు జీవితం యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

25 ఏళ్లుగా నిరంతరం సేవలందిస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వాహకులు, సిబ్బంది, వాలంటీర్లు, భాగస్వామ్య సంస్థలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగించి సమాజాభివృద్ధిలో స్వర్ణభారత్ ట్రస్ట్ మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

# రాజ్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శం

## రాజ్ ట్రస్ట్, పూర్వ విద్యార్థుల సహకారంతో 20 మంది విద్యార్థులకు సైకిల్స్ అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం సెప్టెంబర్ 07 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

సేవే మార్గం అందులోనే సంతోషం ఉంటుందని, సుదూర ప్రాంతాల నుంచి నడుచుకుంటూ వచ్చి విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం రాజ్ ట్రస్ట్, పూర్వ విద్యార్థుల కలిసి ఉచితంగా సైకిళ్లను అందించడం గొప్ప విశేషమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరంలోని 20 మంది పేద విద్యార్థులకు రాజ్ ట్రస్ట్, పూర్వ విద్యార్థులు, స్నేహితుల సహకారంతో సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఉచితంగా సైకిళ్లను అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, రాజ్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శమన్నారు. అన్ని ధర్మాల్లోనూ మానవసేవే అత్యుత్తమ ధర్మమని, ప్రతిఫలం ఆశించకుండా చేసినప్పుడే అది నిజమైన సేవ అని, రాజ్ ట్రస్ట్ చేస్తున్న సేవలు




అద్వితీయమని అన్నారు. నడుచుకుంటూ వచ్చి విద్యనభ్యసిస్తున్న భీమవరం తోపాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లోని 250 మంది పేద విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్ అందించడం అభినందనీయమని అన్నారు.

రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్, ఇందిరా మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి ఇప్పటికి వరకు 200 సైకిల్స్ ను అందించడం జరిగిందని, దీనిలో భాగంగా ఇప్పుడు మరొక 20 సైకిల్స్ ను పేద విద్యార్థులకు అందించామన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, రాజ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా ర్యాలీలు, సమావేశాలు మరియు డీజే వినియోగంపై పోలీసుల సూచనలు







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**


కృష్ణా జిల్లా ఎస్పీ విద్య సాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు గుడివాడ ఎస్ డి పి ఓ పాల శ్రీనివాస్ గుడివాడ డివిజన్ పరిధిలో ప్రజా ర్యాలీలు, సమావేశాలు మరియు ఇతర బహిరంగ కార్యక్రమాల సందర్భంగా ప్రజా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు శబ్ద కాలుష్య నియంత్రణ దృష్ట్యా కార్యక్రమ నిర్వాహకులు, డీజే నిర్వాహకులు మరియు ప్రజలకు క్రింది సూచనలు జారీ చేయడమైనది.

- రెచ్చగొట్టే, మత, కుల లేదా వర్గ విద్వేషాలను ప్రేరేపించే పాటలు, ప్రసంగాలు, నినాదాలు లేదా ఇతర కంటెంట్‌ను డీజే/సౌండ్ సిస్టమ్ ద్వారా ప్రసారం చేయరాదు.
- డీజే/లౌడ్‌స్పీకర్ వినియోగానికి ముందస్తు అనుమతి తప్పనిసరి. అనుమతి లేకుండా లేదా అనుమతి నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.
- డీజే వాహనాలను ట్రాఫిక్‌కు ఎటువంటి ఆటంకం కలగకుండా, రహదారి ఎడమ వైపున మాత్రమే నడపాలి. స్పీకర్లు వాహనం బాడీకి వెలుపల ప్రమాదకరంగా అమర్చరాదు.
- ఆసుపత్రులు, పాఠశాలలు, దేవాలయాలు, మసీదులు, ప్రార్థనా మందిరాలు, వృద్ధాశ్రమాలు తదితర సున్నిత ప్రాంతాల సమీపంలో శబ్దాన్ని నియంత్రిత స్థాయిలో ఉంచాలి.
- రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు లౌడ్‌స్పీకర్/డీజే వినియోగానికి సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.
- ర్యాలీలు, సమావేశాల సమయంలో రహదారి రాకపోకలకు, ముఖ్యంగా అంబులెన్స్ మరియు ఫైర్ సర్వీస్ వంటి అత్యవసర వాహనాల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలిగించరాదు.
- ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే లేదా ఉద్రిక్తతలకు దారితీసే చర్యలు, ప్రసంగాలు లేదా నినాదాలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

పై సూచనలను ఉల్లంఘించిన పక్షంలో భారతీయ న్యాయ సంహిత, 2023 (బి ఎం ఎస్), శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు మరియు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని గుడివాడ డివిజన్ పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు సిఐ నాగ ప్రసాద్, గుడివాడ 1 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, II టౌన్ ఇన్స్పెక్టర్ హనీఫ్, ఎస్సై లు, డిజీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు.





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు పల్లెల్లో పేద ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారు. ఆదివారం జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన 592మందికి గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు.

గ్యాస్ట్రోఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న రోగులకు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు, నేత్ర సమస్యలకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్లు హనుమకొండ దుర్గ భవాని, కణితి శశిరేఖ, గుండె, ఊపిరితిత్తుల సమస్యలకు విజయవాడ కామినేని హాస్పిటల్ వైద్య బృందం తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం అవసరమైన రోగులకు డాక్టర్ సి ఎల్ వెంకటరావు చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు.

## కొత్తగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ.




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**

మండలంలోని అర్హులైన ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లకు కొత్తగా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ తెలిపారు. ఈ ప్రక్రియ ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభమై 16వరకు కొనసాగుతుందని చెప్పారు. కొత్తగా పింఛన్ పొందేందుకు అర్హత ఉన్నవారు తమకు సంబంధించిన స్వర్ణ గ్రామంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు పూర్తిగా నింపిన దరఖాస్తుతో పాటు అవసరమైన ఆధార్ కార్డు, రైస్ కార్డు/ఆదాయ ధృవీకరణ పత్రం, పింఛన్ కేటగిరీకి సంబంధించిన అవసరమైన ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వృద్ధాప్య పింఛన్, వితంతు పింఛన్, ఒంటరి/విడిచిపెట్టబడిన మహిళల పింఛన్, దివ్యాంగుల పింఛన్, చేనేత కార్మికుల పింఛన్, మత్స్యకారుల పింఛన్, డప్పు కళాకారుల పింఛన్, సాంప్రదాయ చెప్పుల తయారీదారుల పింఛన్, టాడీ ట్యాపర్ల పింఛన్, ట్రాన్స్‌జెండర్ పింఛన్ తదితర కేటగిరీలకు సంబంధించి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

దరఖాస్తులు స్వీకరించిన అనంతరం స్వర్ణ గ్రామ సిబ్బంది దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి e`KYC పూర్తి చేస్తారని, అనంతరం సాధారణ అర్హత పరిశీలన, సంబంధిత పత్రాల పరిశీలన మరియు క్షేత్రస్థాయి భౌతిక ధృవీకరణ ప్రక్రియ చేపట్టబడుతుందని తెలిపారు. అర్హత ఉన్న దరఖాస్తులను సంబంధిత అధికారులు తదుపరి పరిశీలన మరియు మంజూరు ప్రక్రియ కోసం సిఫార్సు చేస్తారని వెల్లడించారు.

ఒంటరి/విడిచిపెట్టబడిన మహిళల పింఛన్‌లికు దరఖాస్తు చేసుకునే వారు ప్రత్యేకంగా సంబంధిత అర్హతలను కలిగి ఉండాలని తెలిపారు. వివాహిత మహిళలు విడిపోయి/విడిచిపెట్టబడి ఉన్నట్లయితే నిర్దేశిత వయస్సు మరియు విడిపోయిన కాలానికి సంబంధించిన నిబంధనలను, సంబంధిత ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని; అవివాహిత మహిళలు నిర్దేశిత వయస్సు కలిగి ఉండటంతో పాటు కుటుంబ ఆధారం లేని విషయాన్ని నిర్ధారించే అవసరమైన ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

## వి క్యూబ్ సాఫ్ట్ వేర్ చేయూత

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**




మండలంలోని రెడ్డిపాలానికి చెందిన వి క్యూబ్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ అధినేత పామర్తి వీర రాఘవులు వరంగల్ మల్లి కాంబ మానవికాస కేంద్రంలోని విద్యార్థుల మధ్య ప్రత్యేక కార్యక్రమాన్ని ఘన ంగా నిర్వహించినట్లు మండల పరిధిలో ని రెడ్డిపాలెం గ్రామం నందు సంస్థ అధి నేత పామర్తి వీర రాఘవులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికాంబ మానవికాస కేంద్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రూ.లక్ష నగదు సహాయాన్ని అందజేశారు. ఈ విషయాన్ని ఆయన సోమవారం తెలిపారు. అలాగే విద్యార్థుల మానసిక వికాసానికి, వారి శక్తి సామర్థ్యాలను పెం పొందించేందుకు ఉపయోగపడే రూ.30వేల విలువైన వస్తువులను అందించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి ఈ సందర్భంగా భోజన సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థుల సంక్షేమంతో పాటు మల్లికాంబ మానవికాస కేంద్రంలో పని చేస్తున్న సిబ్బందికి అండగా నిలవాలనే ఉద్దేశంతో, వి క్యూబ్ ఫౌండేషన్ తరపున ప్రతి నెల రూ.50వేలను ఉద్యోగుల జీతాల రూపంలో ఆర్థిక సహాయంగా అందించేం దుకు ముందుకు వచ్చినట్లు వీర రాఘవులు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు రూ.లక్ష చెక్కు అందజేశారు.

## 15 వేల రూపాయల వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని...
## జిల్లా కలెక్టర్ కు డివిఎంసి మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 7**

మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని చంద్రకుంట తండా సుగాలి కులానికి చెందిన హర్షవర్ధన్ నాయక్ వయస్సు 8 సంవత్సరాలు మెంటల్ రిటార్డేషన్ (జీవితకాలం బుద్ధి మాణ్యత) వైకల్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమై ఇబ్బందులు పడుతున్నాడని, సదరం సర్టిఫికెట్ 100% ఉన్న అతనికి 6,000 రూపాయలు పింఛన్ మాత్రమే వస్తుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం శాశ్వతంగా మంచానికి పరిమితమై 100% సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి 15 వేల రూపాయలు ఫించన్ ఇచ్చే విధంగా నిబంధనలు ఉన్నాయని హర్షవర్ధన్ నాయక్ కు 15వేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా కు విజ్ఞప్తి చేశారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని కలెక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన బాధితులతో కలిసి కలెక్టర్ కు అర్జీ అందజేశారు. కలెక్టర్ సమస్యపై సానుకూలంగా స్పందించి, డిఎంహెచ్ఓ ను పిలిపించి ఆయనతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆయనకు తెలియజేశారని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తో పాటు హర్షవర్ధన్ నాయక్ తల్లిదండ్రులు ఉన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

## MRPS పూలికుంటపల్లి గ్రామ అధ్యక్షులుగా యనమల గంగులప్

**జనసముద్రం న్యూస్ అమడగూరు 07/09/2026**



శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలం సెప్టెంబరు 7వ తేదీ 2026సోమవారం పూలకుంటపల్లి ఆర్డిటి కమ్యూనిటీ భవనంలో ఆదివారం రోజు రాత్రి 8 గంటలకు ఎమ్మార్పీఎస్ సమీక్షసమావేశము నిర్వహించడం జరిగింది.

ఆమడగూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఉపాధ్యక్షులు ఎస్పీ నరసింహులు ఎమ్మార్పీఎస్ మండల గౌరవ సలహాదారులు రామాంజినేయులు ఆధ్వర్యంలో పూలికుంటపల్లి గ్రామ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులుగా యనమల గంగులప్ప ఎంపిక జరిగింది ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సభ్యులు అధికార ప్రతినిధి పన్నా రమేష్ పూలికుంట దొడ్డప్ప ప్రధాన కార్యదర్శి సేవల బావాజీ ఉపాధ్యక్షులు శవల మునిరాజు సహాయ కార్యదర్శి సేవల సల్లప్ప ఇర్లశ్రీనివాసులు గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పూలికుంటపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది

ఈ సందర్భంగా ఆమడగూరు మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండలఅధ్యక్షులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఉపాధ్యక్షులు ఎస్పీ నరసింహులు మండల గౌరవ సలహాదారులు జి రామాంజులు మండల కమిటీ ఎమ్మార్పీఎస్ నాయకులు జాతీయ నాయకులుఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు మాన్య శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అలాగే శ్రీ సత్య సాయి జిల్లా ఇంచార్జ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బెనర్జీ మాదిగ శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ పలక ఆంజనేయులు ఆదేశాల మేరకు పూలికుంటపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపిక చేయడం జరిగింది

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ 1994లో మాదిగ దండోరా ఉద్యమం ఏర్పడింది వర్గీకరణ సాధించడానికి 32 సంవత్సరాలు అయినది గుండె జబ్బుల పిల్లలకు ఉచితంగా ప్రభుత్వంతో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ ఉచిత గుండె జబ్బుల ఆపరేషన్ ఏర్పాటు చేయడం ధర్నాలు రాస్తారో ఉద్యమాలు చేసి సాధించారు వృద్ధా పెన్షన్లు డప్పు కళాకారు

వికలాంగుల పెన్షన్లు 200 రూపాయల నుండి 15 వేల వరకు అర్హత ఉన్న వికలాంగులకుప్రతినెల మంజూరు చేయాలని జాతీయ మందకృష్ణ ఎన్నో పోరాటాలు చేశారు వికలాంగులు పెన్షన్ ఎన్నో సాధించారు

ఎమ్మార్పీఎస్ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పాటిస్తామని తెలియజేశారు

అలాగే సెప్టెంబరు 8 ఎనిమిదవ9 వ తేదీల్లో చలో వరంగల్ జాతీయ సమీక్ష సమావేశానికి విజయవంతం చేయాలని పలువురు వ్యక్తులు కొనియాడారు

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ సూర్య దినపత్రిక విలేకరి దండు ఉత్తన్న జెకె పల్లి మాదిగ రిజర్వేషన్ పోరాట సభ్యులు మహిళలు గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు బురుజు కుల్లయప్ప చెవుల వెంకటరమణ చెవుల బావాజీ తదితరులు పాల్గొన్నారు

## పేద, వృద్ధ కళాకారులకు పెన్షన్ల పంపిణీ.

- **పెన్షన్లు అందించిన కొండలమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ మోహన్**
- **కళాకారులకు తగిన ఆదరణ లేకపోవడం బాధాకరం : ఈడే మోహన్**
- **కళాకారుల సంక్షేమానికి వారి సమస్యలను ఎమ్మెల్యే రాము ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం....**






**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**

గుడివాడ కళాకారుల సమైక్య ఆధ్వర్యంలో పేద, వృద్ధ కళాకారులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడివాడ వాసవి చౌక్ వద్ద గల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈడే వెంకట కృష్ణ మోహన్‌కు ఆలయ కమిటీ చైర్మన్ జవ్వాజి గంగరాజు, ధర్మకర్తల కమిటీ సభ్యులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం కళ్యాణ మండపంలో నిర్వహించిన సభలో చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ మాట్లాడుతూ... కళలకు, కళాకారులకు నిలయంగా పేరుగాంచిన గుడివాడలో కళాకారులకు తగినంత ఆదరణ లేకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కళారంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న పేద, వృద్ధ కళాకారులకు అండగా నిలుస్తూ పెన్షన్లు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కళాకారులకు సహాయం అందించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కళాకారుల సమస్యలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేశానని తెలిపారు. కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వపరంగా సహాయం అందించడంతో పాటు, తన వంతుగా వ్యక్తిగత సహకారం కూడా అందిస్తానని ఈడే వెంకట విష్ణు మోహన్ స్పష్టం చేశారు. కళాకారులు నిర్వహించే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహించేలా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళా ప్రదర్శనలకు మరింత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. కళాకారుల ప్రతిభకు వేదిక కల్పించడంతో పాటు, వారి కళలను భావితరాలకు అందించేలా కార్యక్రమాలను రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ కళాకారుల సమైక్య అధ్యక్షుడు పద్మా మైక్ బుజ్జి, కార్యదర్శి టి.ఎస్. బాబు, గౌరవాధ్యక్షుడు మోహన్ రెడ్డి, పలువురు కళాకారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల జలపాతంలో కొత్త అడ్వెంచర్ పర్యాటకం ప్రారంభం
## రెయిన్బో ఎంటర్టైన్మెంట్ సంస్థ సహకారంతో

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 07**



మాచర్ల మండలం నాగార్జునసాగర్ సమీపంలోని ఎతిపోతల జలపాతంలో కొత్త అడ్వెంచర్ పర్యాటకం ప్రారంభం కానుంది. బుధవారం, 09/09/2026 ఉదయం 10:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు.

పర్యటకులకు సాహసకర అనుభవాలు అందించడానికి ఎతిపోతల వద్ద జిప్‌లైన్ మరియు జిప్ సైకిల్ ఏర్పాట్లను పర్యాటక శాఖ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాన్ని రెయిన్బో ఎంటర్టైన్మెంట్స్ సంస్థ నిర్వహిస్తోంది. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఆకాశంలో సాహసయాత్రలు చేయగలిగే ఈ సేవలు ఎతిపోతలను అడ్వెంచర్ మరియు కుటుంబ పర్యటనల ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని నిర్వాహకులు గుర్తుచేశారు.

జిప్‌లైన్ ద్వారా ఎత్తినుంచి పర్యటకులు చుట్టుపక్కల ప్రకృతి దృశ్యాలను వీక్షించగలుగుతారు. అంతేకాదు, జిప్ సైకిల్ ద్వారా పైభాగంలో సైకిల్ నడిపిస్తూ రొమాంచక అనుభవాన్ని పొందవచ్చు. రెండు కార్యక్రమాలకూ పర్యాటక భద్రతకు అత్యధిక ప్రాధాన్యంతో నాణ్యమైన సురక్షణ పరికరాలు, అవసరమైన సేఫ్టీ ఏర్పాట్లు మరియు శిక్షణ పొందిన సిబ్బంది చూడస్తున్నారు.

ప్రాజెక్టు ప్రత్యేకతలు జిప్ లైన్ అడ్వెంచర్ రైడ్ జిప్ సైకిల్ అడ్వెంచర్ రైడ్ నాణ్యమైన అడ్వెంచర్ మరియు భద్రతా పరికరాలు శిక్షణ పొందిన ఆపరేటర్లు మరియు సిబ్బంది కుటుంబాలు, యువత, పర్యాటకులు మరియు అడ్వెంచర్ ప్రియులకు ఆకర్షణ నిర్దేశిత వయస్సు, బరువు మరియు భద్రతా నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ పిల్లల కోసం ప్రత్యేక ఫన్ జోన్ రూపాయి 1.71 కోట్ల ప్రారంభ పెట్టుబడి రెయిన్బో ఎంటర్టైన్మెంట్స్ ప్రతినిధుల ప్రకారం, ఈ కార్యక్రమం పరికరాలు, నిర్మాణాలు, భద్రతా వ్యవస్థలు మరియూ ఇతర సదుపాయాలకు సంబందించి సుమారు రూ. 1.71 కోట్లు పెట్టుబడి పెట్టబడింది. దీని ద్వారా స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి. స్థానికంగా హోటళ్లు, భోజనశాలలు, రవాణా వాహనాలు, చిన్న వ్యాపారాలు తదితర ప్రాంతీయ సేవలకు కూడా గణనీయ లాభం కలగనుంది.

ఎతిపోతల పర్యాటక అభివృద్ధికి నూతన ఊత ఇక్కడికి వచ్చే పర్యాటకులు ఇకపై కేవలం జలపాతం దర్శనంతోనే పరిమితకావడం లేదని అధికారులు చెబుతున్నారు. అడ్వెంచర్ కార్యకలాపాల అమరిక వల్ల పర్యటకులు ఎక్కువ సమయం ప్రాంతంలోగా గడిపే అవకాశముందని, దీంతో ఎతిపోతలు ప్రకృతి, అడ్వెంచర్ మరియు కుటుంబ వినోదానికి ప్రతిష్ఠాత్మక కేంద్రంగా మారుతున్నట్లు వారు ఆశపడ్డారు.

**రెయిన్బో ఎంటర్టైన్మెంట్ స్పందన:**

సంస్థ ప్రతినిధుల వ్యాఖ్య: ృఎతిపోతల జలపాతానికి వచ్చే ప్రతి పర్యాటకుడికి ప్రత్యేకమైన, సురక్షితమైన మరియు మరపురాని అనుభూతి అందించడమే మా లక్ష్యం. ప్రకృతి అందాలకు అడ్వెంచర్ జోడించడం ద్వారా ఇక్కడ పర్యాటక ఆకర్షణను పెంపొందించడానికి మేము కృషి చేస్తున్నాం. పర్యాటక శాఖ, సంబంధిత అధికారులు అందిస్తున్న సహకారానికి మనఃపూర్వక కృతజ్ఞతలు. ఈ ప్రాజెక్టు స్థానిక ఉపాధి అవకాశాలను విస్తరించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని ఆశిస్తున్నాం.‘

భవిష్యత్తు ప్రణాళికలు రెయిన్బో ఎంటర్టైన్మెంట్స్ రెయిన్బో ఎంటర్టైన్మెంట్ తెలియజేసినట్లుగా, రాబోయే రోజుల్లో పర్యాటకుల అభిరుచులు మరియు ప్రాంతీయ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని అడ్వెంచర్ మరియు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

సంప్రదించడానికి:రెయిన్బో ఎంటర్టైన్మెంట్స్ :
ఎతిపోతల జలపాతం పర్యాటక యూనిట్
ఫోన్: 9866029191 / 7207401666
(ప్రారంభ తేదీ, సమయం సంబంధించి మార్పులు సంభవించవచ్చు;అధికారికప్రకటనలనుపాటించవలెను.)

## వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**





భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు

# :శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో భక్తకోటి రద్దీ







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తజనం బారులు తీరటంతో ఆలయ ప్రాంగణమంతా రద్దీగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు.

తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# చొప్పడి గ్రామంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ

## హాజరైన జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ కుమార్

**అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**

అనంతగిరి మండలం కొనాపురం పంచాయతీ పరిధిలోని చొప్పడి గ్రామంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రైతుల భూములకు సంబంధించిన హక్కులను అధికారికంగా గుర్తించే పట్టా పాస్ పుస్తకాలను రైతులకు అందజేయడంతో గ్రామంలో సంతోషకర వాతావరణం నెలకొంది.

కొనాపురం విలేజ్ రెవెన్యూ అధికారి విజయమణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు హాజరయ్యారు.

కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతగిరి మండల ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ కుమార్ పాల్గొని రైతులను అభినందించారు.

ఈ సందర్భంగా రైతులకు పట్టా పాస్ పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు. భూమికి సంబంధించిన హక్కులను నిర్ధారించుకోవడంలో పట్టా పాస్ పుస్తకాలు ఎంతో ముఖ్యమైనవని, రైతులు తమ భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. భూ సమస్యలు, రికార్డుల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి



పరిష్కరించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి అనంతగిరి ఎంపీపీ మితులు, స్థానిక ఎంపీటీసీ అరుణ నవీన్ హాజరై రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు టి. ముత్యాలమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు జన్ని భాస్కర్ రావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డానియల్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా రైతులకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా అమలు కావడం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ సంబంధిత కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పట్టా పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు తమ భూములకు సంబంధించిన రికార్డులు అందుబాటులోకి రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో భూములకు సంబంధించిన లావాదేవీలు, రుణ సదుపాయాలు, ఇతర ప్రభుత్వ సేవలను పొందేందుకు ఈ పత్రాలు ఉపయోగపడతాయని వారు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల నవీకరణ, అర్హులైన రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని స్థానికులు కోరారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా గోపాలపురం

## సీఎం చంద్రబాబు ప్రశంసలు అందుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.



టీడీపీ కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు చేత ప్రశంసలు అందుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 7 ద్వారకాతిరుమల**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో




సోమవారం నిర్వహించిన టీడీపీ లీడర్స్ కాంక్లేవ్‌లో గోపాలపురం నియోజకవర్గం అరుదైన గుర్తింపు సాధించింది.రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించగా.. పార్టీ కార్యక్రమాల అమలు, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాప్-5 నియోజకవర్గాల్లో గోపాలపురం నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పనితీరును సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

నియోజకవర్గంలో అనుసరించిన వ్యూహాలు, ప్రణాళికలను సభలో వివరించాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. పార్టీ అధిష్టానం నిర్దేశించిన ప్రణాళికలను కిందిస్థాయి వరకు తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తల సమష్టి కృషే ఈ విజయానికి కారణమని తెలిపారు.

ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులకు

అందజేయడంలో స్థానిక యంత్రాంగం, పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో గోపాలపురం టాప్-5లో నిలవడంపై స్థానిక టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# కటికి గ్రామంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ

## రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేసిన జనసేన పార్టీ మండల కార్యదర్శి సాయి కుమార్

**అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 7**

అనంతగిరి మండలం బొర్రా పంచాయతీ పరిధిలోని కటికి గ్రామంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

రైతుల భూములకు సంబంధించిన హక్కులను అధికారికంగా గుర్తించే పట్టా పాస్ పుస్తకాలను రైతులకు అందజేయడంతో గ్రామంలో సంతోషకర వాతావరణం నెలకొంది.

విలేజ్ రెవెన్యూ అధికారి కొర్ర కృపాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధరాజకీయపార్టీల నాయకులు, రైతులు, గ్రామస్థులు హాజరయ్యారు. కార్యక్రమానికి జనసేన పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి సాయి కుమార్ కూడ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సాయి కుమార్ తన చేతుల మీదుగా రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేసి అభినందించారు.రైతుల భూములకు సంబంధించిన హక్కులు, రెవెన్యూ రికార్డులకు పట్టా పాస్ పుస్తకాలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.




భూములకు సంబంధించిన రికార్డుల్లో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సాయి కుమార్ సూచించారు. రైతులకు ప్రభుత్వం అందించే రెవెన్యూ సేవలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా పట్టా పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు తమ భూములకు సంబంధించిన అధికారిక పత్రాలు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో భూములకు సంబంధించిన లావాదేవీలు, రుణ సదుపాయాలు, ఇతర ప్రభుత్వ సేవలనుపొందేందుకుఈపత్రాలుఉపయోగపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపీపీ మిత్తుల, మాజీ సర్పంచ్ జన్ని అప్పారావు, ఎంపీటీసీ అరుణ నవీన్, జనసేన పార్టీ పంచాయతీ నాయకులు త్రినాథ్, పీసా కార్యదర్శి డానియల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు రెవెన్యూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, అర్హులైన రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేసే కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని గ్రామస్థులు కోరారు.

కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వర్గాల వారీగా ఓటర్ల తుది జాబితాల ప్రదర్శన



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో బీసీ, ఎస్టీ, ఎస్సీ వంటి సామాజిక వర్గాల వారీగా ఓటర్ల తుది జాబితాను సోమవారం ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ ప్రదర్శించారు. గ్రామ సభల ద్వారా ఆయా గ్రామాల్లోని ఓటర్ల జాబితాలను పరిశీలించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో నిర్ధారించి తుది పబ్లికేషన్ చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా, ఎటువంటి అర్హత కలిగిన ఓటరు వివరాలు తప్పిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలరని ఎంపీడీఓ ఇమ్రాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓ జి.ఎస్.ఎస్.అంజనాదేవి, జూనియర్ అసిస్టెంట్ పోలుకొండ బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 40ఏళ్ల చర్మకారులకు పింఛన్లు ఇవ్వాలి.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.07.**

40ఏళ్లు నిండిన చర్మకారులు, 50ఏళ్ల డప్పు కళాకారులకు ప్రభుత్వ పింఛన్లను ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బుల్లా త్యాగరాజు(కింగ్) కోరారు. ఈ విషయమై సోమవారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు.

# చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ. 2.03 కోట్లు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 7 ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను సోమవారం తెరిచి లెక్కించారు. గడిచిన 18 రోజులకు రూ.2,03,75,763/- బంగారం 0.104 గ్రాములు, వెండి 2.410 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 2,000(2 నోటు)పాత రూ.500 (5నోట్లు) చెల్లని రూ. 6,500/- నోట్లతో పాటు 19 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్ వి చందన , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతరావు, ఎం శ్రీనివాస్ రావు, సిహెచ్. శివకృష్ణ , కాకి సురేష్, ఏ. సత్యనారాయణ ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర బహూకరణ వేడుకలో లంకా సత్యనారాయణ

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 7 ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమలలోని శ్రీ వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు సోమవారం నూతన వస్త్ర బహూకరణ వేడుక ఘనంగా జరిగింది.దెందులూరు మండలం పెరుగూడెం గ్రామానికి చెందిన కమ్మ నాగేంద్ర కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకకు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి హేమంత్, మండల నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు, గువ్వల మావుళ్ళ రావు, గుణ్ణం రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చిర్రి తో జనసేన నాయకులు

## మేకల మంగరాజు రాయి సుబ్బారావు



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటీయాకుల గూడెం గ్రామంలో ఉన్నటువంటి గన్నరపు కుంటలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లికి తన వంతు సాయం చేస్తానని గుడి పనులు ప్రారంభించాలని జనసేన నాయకులకు సర్పంచ్ వ నమా రాంబాబు అలాగే గ్రామస్తులు రాయి నరేష అలాగే గ్రామ ఆడపడుచులు గ్రామసర్పంచ్‌గ్రామస్తులుఎమ్మెల్యే చిర్రి బాలరాజుకోరారు ముఖాముఖి భేటీ అయ్యారు

# ఆడాకులు పంచాయతీలో ఇంటింటా ప్రచారం

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన ఎం.వి.వి. ప్రసాద్




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 7**

పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలం ఆడాకులు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి. ప్రసాద్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.అనంతరం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram